సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 8 | మార్చి | 2025 | పేజీలు : 21




## నేడు రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ రాక



కాళోజి కళాక్షేత్రంలో కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమం

2 లో



# చిక్కులు తొలగేనా..!

- త్వరలో భూ భారతి
- భూ సమస్యల పరిష్కారం దిశగా చట్టం రూపకల్పన
- త్వరలో అమలులోకి నూతన చట్టం...!
- వీఆర్ఓ , వీఆర్ఏ వ్యవస్థలో యోగ్యులైన వారిని తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం
- మార్గదర్శకాలపై రైతుల్లో అసక్తి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 07, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో త్వరలో భూ భారతి చట్టం అమలులోకి రానుంది. తాము అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామి ప్రకారం ధరణి స్థానంలో నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకు రావడానికి ఏర్పాట్లు చేసింది. భూ భారతి పేరు మీద తీసుక వస్తున్న ఈ చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపారు. అనేక రకాల భూ సమస్యల కు పరిష్కారాలు భూ భారతి చట్టంతో లభిస్తాయని ప్రభుత్వం ప్రకటిస్తుండడంతో మార్గదర్శకాల పై రైతుల్లో అసక్తి నెలకొంది. భూమాత ఎప్పుడొ స్తావమ్మా ... అంటూ రైతులు కంటికి కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. ధరణి పోర్టల్ తో భూ సమస్యలు పరిష్కారం కాక రైతులు నేటికి ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే గత ప్రభుత్వం మిగతా 2లో..



## వరంగల్ పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్

2 లో



# కాలుతున్న అడవులు

పట్టించుకోని అటవీశాఖ అధికారులు..!!

నీళ్ల ఒర్రెవద్ద కాలుతున్న అడవులు

విలువైన చెట్లు కాలిబూడిద, వన్యప్రాణుల అరణ్య రోదన

2 లో

## నిజామాబాద్ సిపిగా సాయి చైతన్య ఐపీఎస్

భూపాలపల్లి ములుగు ,వరంగల్ జిల్లాలతో ప్రత్యేక అనుబంధం



6 లో

## ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా అంకిత్ కుమార్



2 లో

## పద్మశాలి గ్రామ కమిటీ అధ్యక్షులుగా బాసాని ప్రకాష్



శాయంపేట, మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట పద్మశాలి కుల గ్రామ కమిటీ ఎన్నికను మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనంలో శుక్రవారం పద్మశాలి కుల పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బాసాని ప్రకాష్, ఉపాధ్యక్షులుగా తుమ్మ ప్రభాకర్, మామిడి మారుతి, ప్రధాన కార్యదర్శిగా మంత్రి రమేష్ బాబు ( రాజు ), సహాయ కార్యదర్శులు గా బాసాని నవీన్, బత్తుల రాజేష్, ప్రచార కార్యదర్శిగా బాసాని బాలకృష్ణ, కోశాధికారి గొట్టిముక్కుల రమేష్, కార్యవర్గ సభ్యులుగా కడారి చంద్రమౌళి, బత్తుల శ్రీధర్, మార్త రాజు, పసునూటి తిరుపతి, దిండుగాల రమేష్, చల్ల శ్రీనివాస్, బాసాని శ్రీనివాస్, లక్ష్మీనమూర్తి, దుబాసి రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు ప్రకాష్ మాట్లాడుతూ పద్మశాలి కుల బాంధవులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని, మనమంతా ఏకతాటిపై ముందుకు సాగుతూ, కుల పెద్దల సలహాలు, సూచనలు పాటిస్తానని తెలిపారు. అనంతరం తన ఎన్నికకు సహకరించిన పద్మశాలి కుల పెద్దలకు, కుల బాంధవులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## మల్లయ్య సేవలు మరువలేనివి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్



తొర్రూరు, మార్చి 7 మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ పార్టీకి దాసరి మల్లయ్య చేసిన సేవలు మరువలేనివని తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ అన్నారు. గురువారం రాత్రి అనారోగ్యంతో దాసరి మల్లయ్య మృతిచెందగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన స్వాతంత్ర సమరయోధుడిగా కాంగ్రెస్ పార్టీ సైనికుడిగా తొర్రూరులో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడని అన్నారు. అనేకమంది కాంగ్రెస్ నాయకులను తయారు చేశాడని, ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీ మరువలేదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, ఏఎంసి డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి, నాయకులు గుండాల నర్సయ్య, వెంకన్న యాదవ్, రామ్మూర్తి యాదవ్,గూడెల్లి రామచంద్రయ్య, కృపాకర్ రాజు,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, భూతం భరత్, చిట్టిమల్ల మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా అంకిత్ కుమార్

హనుమకొండ సూర్యప్రతినిధి ,మార్చి 7 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీగా అంకిత్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అంకిత్ కుమార్ గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ట్రైనీ ఐ. పి. ఎస్ గా పని చేశారు. ప్రస్తుతం డీసీపీ గా ఉన్న రవీందర్ సిఐడి విభాగం ఎస్పీగా బదిలీ అయ్యారు.

# చిక్కులు తొలగేనా...!

మొదటి పేజీ తరువాయి..

తీసుకు వచ్చిన ధరణి వెబ్ సైట్ కారణంగా రైతులు తమ రికార్డుల విషయంలో నానా అవస్థలు పడ్డారు. ఇప్పటికి పడుతు నే ఉన్నారు. ధరణిలో దొర్లిన తప్పిదాలను సరి చేసుకోవ డానికి కార్యాలయాలు చుట్టూ తిరుగు తూనే ఉన్నారు. అయినా కూడా అప్షన్ లు అందుబాటులో లేక సమస్యలకు పరిష్కారాలు దొరకడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ధరణి స్థానంలో నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుక రావడానికి ఏర్పాట్లు చేసింది. భూ భారతి పేరు పేరు మీద తీసుకు వస్తున్న ఈ చట్టానికి గవర్నర్ ఆమోదం కూడా తెలిపారు. అనేక రకాల భూ సమస్యలకు పరిష్కారాలు భూ భారతి చట్టంతో లభిస్తాయని అధికారులు చెబుతున్నారు. ఇకనైనా తమ భూ సమస్యలకు పరిష్కారాలు దొరకుతాయని రైతులు గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు.

### మార్గదర్శకాల పై...

ధరణిలో ఎదురైన తప్పులను సవరించడానికి చాలా మట్టుకు ఆప్షన్ లు లేవు. చాలా మందికి కొత్త పాస్ పుస్తకాలు కూడా రాలేదు. ఇవి కాకుండా వేల సంఖ్యలో పార్ట్ బి కేసులు ఉన్నాయనే వ్యాఖ్యలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. వీటిన్నింటికి పరిష్కారాలు దొరకడం లేదని పేర్కొంటున్నారు. నూతన చట్టం లో ఇలాంటివి అన్ని పరిష్కారమవుతాయని అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం చట్టం ద్వారా తహశీల్దార్లు, ఆర్డిఒ , అదనపు కలెక్టర్ లకు అధికారా లను కేటాయించనున్నారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అస్కారం లేకుండా పకడ్బందీగా సర్వే చేయించి ప్రతి మ్యూ



టేషన్ కు కూడా మ్యాప్ తప్పని సరి చేయనున్నారని, భవిష్యత్తులో గొడవలు రాకుండా వారసత్వ భూములకు పూర్తి స్థాయి విచారణ జరిపిన తరువాతనే పాస్ పుస్తకాలు ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ చట్టం ద్వారా సాదాబైనామాలకు కూడా మోక్షం లభించనున్నట్లు తెలుస్తోంది. జిల్లా స్థాయిలోనే భూ సమస్యలకు పరిష్కారం కల్పించే విధంగా రెండు అంచెల అప్పీల్ వ్యవస్థతో ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేయ నున్నారు. భూ భారతి చట్టం ద్వారా ఇకనైనా తమ భూ సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయని రైతులు గుంపెడు ఆశతో ఎదరు చూస్తున్నారు.

## నేడు రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ రాక

### కాళోజి కళాక్షేత్రంలో కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమం

వరంగల్ లీగల్: మార్చి 7: మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక మధ్యవర్తిత్వ కార్యక్రమం ( నేషనల్ లోక్ అదాలత్ అండ్ కమ్యూనిటీ మీడియేషన్ ప్రోగ్రాం)ను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ చేతుల మీదుగా శనివారం ప్రారంభోత్సవం చేయనున్నట్లు హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో సామాజిక మధ్యవర్తిత్వ వాలంటీర్లతో జస్టిస్ సుజోయ్ పాల్ సమావేశమవుతారని, ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కమ్యూనిటీ మీడియేషన్ ప్రతినిధులు తదితరులు హాజరు అవుతున్నారని తెలిపారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్ ను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ సింగ్ 2011 ఐపిఎస్ బ్యాచ్ కు చెందినవారు. 2012 సంవత్సరంలో ములుగు ఏ. ఎస్పీగా, వరంగల్ రూరల్ ఓ ఎస్ డి గా పని చేశారు. అనంతరం ఎల్.బి నగర్ డిసిపీ గాను, ఎస్పీగా జగిత్యాల్లో పనిచేశారు. ప్రస్తుతం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ గా బదిలీ అయినారు.

## కాలుతున్న అడవులు

### పట్టించుకోని అటవీశాఖ అధికారులు..!!

### నీళ్ల ఒర్రెవద్ద కాలుతున్న అడవులు

### విలువైన చెట్లు కాలిబూడిద, వన్యప్రాణుల అరణ్య రోదన



తాడ్వాయి మర్చి07మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయికి సమీపంలొ అడవులు కాలుతున్నాయి.బీరెల్లి- రంగాపురం వెల్లె ప్రధానరోడ్డుకు నీళ్ల ఓవాగు ఏరియా అంతా అడవుల్లోల్ల మంటలు వ్యాపించాయి. రెండురోజులుగా ఈమంటలు మండుతునె ఉన్నాయి.రోడ్డువెంబడి వెల్లుతున్నా ఉద్యోగులు భైకులు,కార్లలొ వెల్లుతున్న ప్రయణికులు చూసివెల్లుతున్నారు. కాని ఆమంటల్ని ఆర్పుదామని వాల్లకు అనిపించలేదు. పారెస్టు అధికారులు, సిబ్బంది ఉన్నారు.మంటల్లో ఆర్పేందుకు ధైర్యంరాకపోయిన కనీసం ఫారెస్టు అధికారులకు సమాచారమైన తెలపాలి.తునికాకు పెరిగేందుకు కాంట్రక్టర్లు అడవులను తగుల బెట్టిస్తున్నట్లు సమాచారం..? తునికాకు కోసం చేపట్టె పనుల్లొ ఎరగడి పెట్టడం మొదటిది.గంగారం వైపున గుట్టలపై మంటలు పెట్టారు. ఇవిరాత్రి సమయాలలొ మండు తున్నాయి. అటవిలోని మూగ జంతువులు ఇబ్బంది పడుతున్నాయి. అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్లనే కాలుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.





## కోట గుళ్ళ గణపేశ్వరునికి పట్టు వస్త్రాల బహూకరణ

గణపురం రూరల్, మార్చి 07 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు గణపురం మండల కేంద్రానికి చెందిన పింగిళి రమేష్ చందర్ రెడ్డి సూర్య మ్మ, దంపతుల కుమారుడు, కోడలుసాదన్ రెడ్డి దీప్తి దంపతులు ఆలయానికి సంవత్సరానికి సరిపడా పట్టు వస్త్రాలను శుక్రవారం బహూకరించారు. గత నాలుగు సంవత్సరాలుగా స్వామివారికి అలంకరించే పట్టు వస్త్రాలను వారు బహూకరిస్తున్నారు. అందులో భాగంగా రూ.16 వేల విలువైన పట్టు వస్త్రాలను ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి ప్రతి సంవత్సరం పట్టు వస్త్రాలను అందజేస్తున్న పింగిళి రమేష్ చందర్ రెడ్డి సూర్య మ్మ, సాదన్ రెడ్డి దీప్తి దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## కేంద్ర హోమ్ శాఖ సహాయక మంత్రి బండి సంజయ్‌ని కలిసిన ములుగు జిల్లా బీజేపీ నాయకులు



ఏటూరునాగారం. మార్చి 7 మేజర్ న్యూస్ సూర్య: భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ ని కలిసి ఏటూరు నాగారం క్రాస్ రోడ్డు నుండి వై జంక్షన్ వరకు నేషనల్ హైవే రోడ్డుకు ఆనుకొని ఉన్నటువంటి పురాతనతనం కాలంలో స్వయంభుగా వెలసిన హనుమాన్ గుడిని మరియు ప్రస్తుత నిర్మాణంలో ఉన్న 45 ఫీట్ల హనుమాన్ విగ్రహాన్ని తొలగించాలంటూ ఎన్ హెచ్ అథారిటీ అధికారులు నిర్మాణంలో ఉన్న 45 ఫీట్ల హనుమాన్ విగ్రహా పనులను నిలిపివేయడం జరిగింది అని ఈ విషయమై పురాతన స్వయంభుగా వెలిసిన హనుమాన్ గుడిని మరియు నిర్మాణంలో ఉన్న హనుమాన్ విగ్రహాన్ని తొలగించకుండా చూడాలని కేంద్ర హోం శాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ నీ కలసి వినతి పత్రంఇచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బర్తారపు నరేష్ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం, ఏటూరు నాగారం మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి మాజీ మండల అధ్యక్షులు గాడి చర్ల రాజశేఖర్ మండల ప్రధాన కార్యదర్శి లు కర్నే సంపత్ గద్దల ప్రణయ్ యువ మోర్చా మండల అధ్యక్షులు పేయ్యల రాకేష్ గారు యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బోడ రాజు తదితరులు పాల్గొన్నారు,



# తవ్వారు... వదిలేశారు

### ఆర్టీసీ కాంట్రాక్టర్ నిర్వాకం

### 10 కుటుంబాలకు తాగునీరు బంద్



గణపురం రూరల్, మార్చి 07 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం తవ్వకాలు చేపట్టిన సదర్ కాంట్రాక్టర్ ఒకేరోజు పనులు చేసి నల్లాలను ధ్వంసం చేశారు. దీంతో బస్టాండ్ ను ఆనుకొని ఉన్న కాంప్లెక్స్ గృహ సముదాయాలకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచి పోయింది. సమీప గృహ సముదాయాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తవ్వకాలు చేపట్టడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. గత ఐదు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ కు బాధిత కుటుంబాల వారు ఫిర్యాదు చేశారు. బస్టాండ్ కు వెళ్లే దారిలో గుంత తవ్వడంతో ప్రమాదకరంగా మారింది. ఈ విషయమై ఆర్టీసీ అధికారులు తమకు సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు. వెంటనే నల్లాలకు మరమ్మతులు చేసి తమకు త్రాగునీటి సరఫరా చేయాలని ప్రైవేట్ కాంప్లెక్స్ గృహ సముదాయాల వారు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి



టేకుమట్ల మార్చి 07 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల బిజెపి ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు ఓజ్జ అజయ్ కుమార్ యాదవ్ – కీర్తనల వివాహ రిసెప్షన్ అంకుషాపూర్ గ్రామంలో నిర్వహించగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



ఐనవోలు మార్చి (7) సూర్యా న్యూస్: ఐనవోలు మండలం పంతిని గ్రామం లో బైక్ పై వెళ్తున్న వ్యక్తి ని గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి, అతడిని ఆసుపత్రి తీసుకు వెళ్తుండగా మార్గ మధ్య లో మృతి చెందారు, క్షతగాత్రుడు ఇల్లందా గ్రామానికి చెందిన నిమ్మనబోయిన రమేష్ (38)గా గుర్తించారు.

### 17వ అఖిలభారత పద్మశాలి సంఘం

# మహాసభలు విజయవంతం చేయాలి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 07 మేజర్ న్యూస్:17వ అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభలు విజయవంతం చేయాలని పద్మశాలి మహాసభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో పద్మశాలీలు హాజరు కావాలని జిల్లా అధ్యక్షులు గోనే భాస్కర్ విజ్ఞప్తి చేశారు.శుక్రవారం భూపాలపల్లి రెడ్డి కాలనీ మంజునాథ టెక్స్ టైల్స్ ఆవరణలో హలో పద్మశాలి చలో హైదరాబాద్₹ గోడ పత్రికలను జిల్లా అధ్యక్షులు గోనె భాస్కర్ ఆధ్వర్యంలో పద్మశాలి జిల్లా నాయకులు ఆవిష్కరించారు. హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈనెల తొమ్మిదవ తేదీ ఆదివారం జరిగే 17 వ అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభ, ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో పద్మశాలీలు హాజరై పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు గోనె భాస్కర్ కోరారు.ఈ సభకి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు జిల్లాలోని అన్ని మండలాల నుండి పద్మశాలీలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు షేర్ కుమార్, భీమనాథుని సత్యనారాయణ, క్యాతం సతీష్ కుమార్ పాసిగంటి శ్రీనివాస్, కొండబత్తుని మార్కండేయ, పల్నాటి రవీందర్, రాచర్ల చంద్రమౌళి, గుండేటి శ్రీనివాస్, పెనుమల్ల రమేష్, కుసుమ చంద్రశేఖర్, కోడలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఏటూరు నాగారంప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు



ఏటూరునాగారం. మార్చి 7.మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రోజున కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్,, బి .రేణుక మేడం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కస్తూరిబాయి మహిళా మండలి వృద్ధాశ్రమం వ్యవస్థాపకురాలు కొమరగిరి .కేశవరావు సామ్రాజ్యం .జి సి డి ఓ సుగుణ ,ఎస్ ఓ శ్యామల హాజరు కావడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నేపథ్యం' విద్యార్థులకు వివరించారు. అనంతరం కొమరగిరి సామ్రాజ్యం మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, తమ వంతుగా సమాజానికి సేవను అందించాలని చెప్పారు .అనంతరం సుగుణ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు అదేవిధంగా శ్యామల గారు విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించాలని కోరారు .ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్,, డి. నవీన్ . మలయాళీ తెగకు చెందిన శ్రీపతి జడ్జి అయిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు.ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ సి హెచ్ వెంకటయ్య 'ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవుళ్ళు కొలువై ఉంటారని కొనియాడారు'. ఐ క్యూ ఏ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు తగు సూచనలు అందించారు అదేవిధంగా ప్రథమ మహిళలు ఇప్పటివరకు అన్ని రంగాల్లో ఎవరైతే ఉన్నారో వారందరినీ ఒకసారి పరిచయం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు అధ్యాపకేతర బృందం. సంపత్, మున్ని, జీవవేణి, రమేష్, శేఖర్, సుమలత, అభిలాష్, భావన ,భాస్కర్. విజయలక్ష్మి. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలి



## కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 07 మేజర్ న్యూస్: పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్, పంచాయతి అధికా రులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ హాల్లో మున్సిపల్, గ్రామ పంచాయతిల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించుట, వేసవిలో మొక్కల సంరక్షణ చర్యలు తదితర అంశాలపై మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్దాలు సేకరణ జరగాలని ఆదేశించారు. వ్యర్దాలు ఆరుబయట వేస్తే జరిమానాలు విధించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చికెన్, చేపలు, మాసం విక్రయించే వ్యాపారులకు అలాగే నిత్యావసర సరుకులు విక్రయించే వ్యాపారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు చేయొద్దని నోటీస్ జారీ చేయాలని సూచించారు.నాన్ వెజ్ వ్యర్దాలు రహదారుల వెంబడి వేస్తున్నారని, నోటీసులు జారీ చేసి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టం ప్రకారం జరిమానా విధించాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిశుభ్రతా నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేకరించిన వ్యర్థాలతో డంపింగ్ యార్డుల్లో వర్మీ కంపోస్టు తయారీ చేయాలని, వర్మీ ఎరువులు మొక్కలకు.వినియోగించాలని తెలిపారు. వ్యర్థాలను ఆదాయ వనరుగా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.వేసవి నేపథ్యంలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, వాటికి సమయానికి నీరు అందేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ట్యాంకర్ల లో నీరు వేడిగా ఉంతుందని, అలాంటి నీళ్లు మొక్కలకు



పోయడం వల్ల చనిపోతాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంజూరునగర్ నుండి సింగరేణి నివాస గృహాలకు వెళ్లే దారిలో వ్యర్దాలు వేస్తున్నారని, నియంత్రణ చర్యలు చేపట్టాలని, వ్యర్దాలు వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫంక్షన్ హాళ్లు, మద్యం దుకాణాల వద్ద వ్యరాద్దలు వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యర్థాలు కాల్చితే కఠిన చర్యలు తీసుకోవడంతో జరిమానా విధించాలని, నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. వ్యాపారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు చేయొద్దని నోటీస్ జారీ చేయాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టి జరిమానా విధించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీఓలు, పంచాయతి కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్



హనుమకొండ, మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. కాగా హనుమకొండలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు, వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య, తదితర వివరాలను అదనపు కలెక్టర్ పరీక్ష కేంద్రాల అధికారులను అడిగి తెలుసుకున్నారు.



# మహిళలు ఎదిగితే సమాజం

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 7,మేజర్ న్యూస్ (సూర్య ):





మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని,విద్య ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలం బన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.ఒక మహిళ విజయ వంతురాలు అయితే కుటుం బంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి లు మాట్లాడుతూ సమాజం, కుటుంబంనిజమైన అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ రంగాలలో మరింత ప్రోత్సాహం అవసరమని అన్నారు.వేడుకలకు హాజరైన డిఎంహెచ్వో డాక్టర్ మురళీధర్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ నాగవాణి, డి ఎ వో విజయనిర్మల, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, షీ టీమ్స్ సబ్ ఇన్స్పెక్టర్ సునంద, సిడబ్ల్యుసి మెంబర్ పి.అశోక్, జయశ్రీ, లక్ష్మి, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, కమలాదేవి,తదితరులు మహిళా సాధికారత అభివృద్ధిపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

# జూట్ ఉత్పత్తులపై అవగాహన అవసరం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

**జూట్ మార్క్ ఇండియా పథకం పై జూట్ ఉత్పత్తిదారులకు, ఎస్ హెచ్ జీ మహిళలకు అవగాహన సదస్సు**

**జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్**




వరంగల్, మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య: జూట్ ఉత్పత్తులపై అవగాహన అవసరమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు.శుక్రవారం వరంగల్ రైల్వేస్టేషన్ సమీపంలో గల ఎం.కె. నాయుడు హోటల్ లోని అపూర్వ హాల్ లో భారత ప్రభుత్వ టెక్స్ టైల్ మంత్రిత్వశాఖ సహకారంతో జాతీయ జనపనార బోర్డు ఆధ్వర్యంలో జూట్ మార్క్ ఇండియా పథకం పై స్వయం సహాయక గ్రూపు (ఎస్ హెచ్ జీ) మహిళలకు, జ్యూట్ ఉత్పత్తిదారులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారుభారత టెక్స్ టైల్ మంత్రిత్వశాఖ టెక్స్టైల్ కమిటి హైదరాబాద్ ఇంచార్జి అధికారి కె.శిరీష అధ్యక్షతన జరిగిన సదస్సులోకలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ హితమైన జనపనార ఉత్పత్తులు ప్రజల దినచర్యల్లో భాగం కావాలని అప్పుడే జనపనార ఉత్పత్తుల కు డిమాండ్ తో పాటు పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని అన్నారు. జనపనారతో ప్రజలకు నిత్య జీవితంలో ఉపయోగపడే పలు రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చని తెలిపారు. ఈ దిశగా జూట్ ఉత్పత్తుల తయారిదారులు దృష్టి సారించి ఉత్పత్తులను పెంచాలని అన్నారు. జూట్ ఉత్పత్తులకు జూట్ బోర్డ్ లేబుల్ ఉంటే మార్కెట్లో డిమాండ్ తో పాటు మంచి ధర పొందవచ్చని పేర్కొన్నారు. ఇందుకుగాను జాతీయ జనపనార బోర్డు వారు అందించే అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనపనార వినియోగం ఇపుడిపుడే పెరుగుతుందని వీటి ఆవశ్యకత పై ప్రజల్లో మరింతగా అవగాహన రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల అవసరాలతో పాటు ప్రస్తుత మార్కెటింగ్ కు అనుగుణంగా



జనపనార ఉత్పత్తులు రావాలని ఈ దిశగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఉండాలని జనపనార ఉత్పత్తుల తయారీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరంగల్ లో తయారు అవుతున్న జూట్ ఉత్పత్తుల నైపుణ్యం చూస్తుంటే సరైన మార్కెటింగ్ ఉంటే వరంగల్ ఉత్పత్తులకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని జూట్ ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ కల్పించేలా జనపనార బోర్డుతో పాటుగా టెక్స్ టైల్ కమిటి సహకారం తీసుకోవాలని, తయారీదారులు తమ జూట్ఉత్పత్తులకు టెక్స్ టైల్ కమిటీ ద్వారా అమోదం పొందితే అట్టి ఉత్పత్తులకు బ్రాండింగ్ వస్తుందని తెలిపారు. తద్వారా సరైన మార్కెటింగ్ జరుగుతుందని జనపనార ఉత్పత్తులను తయారుచేయడం ఎంత ముఖ్యమో వాటికి సరైన మార్కెటింగ్ లభించడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ అన్నారు.పర్యావరణానికి ప్రమాదకరం గా పరిణమించే ప్లాస్టిక్ స్థానంలో జూట్ ఉత్పత్తుల వినియోగం పెరిగేలా జూట్ తయారీదారుల సంఖ్య పెరగాలని కలెక్టర్ అన్నారు.వరంగల్ జిల్లాలో జనపనార ఉత్పత్తులు ప్రభుత్వ కార్యక్రమాల్లో, పథకాల్లో వినియోగించడం తో పాటుగా జూట్ ఉత్పత్తి దారులకు శిక్షణ, మార్కెటింగ్ కు జిల్లా పాలనా యంత్రాగం పూర్తిగా సహకరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జూట్ మార్క్ ఇండియా పథకంపై స్వయం సహాయక మహిళ గ్రూపులు పూర్తిగా అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. జనపనార ఉత్పత్తులు, మార్కెటింగ్ తదితర అంశాలతో కూడిన జూట్ మార్క్ ఇండియా పథకంపై భారత ప్రభుత్వ టెక్స్టైల్ మంత్రిత్వశాఖ టెక్స్ టైల్ కమిటి అసిస్టెంట్ డైరెక్టర్ జె.నిశాంత్ మేత్రాస్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం వివిధ జనపనార ఉత్పత్తుల తో ఏర్పాటు చేసిన ప్రదర్శనను కలెక్టర్, అదనపు కలెక్టర్ తిలకించి తయారీ దారులను అభినందించారు. ఈ సందర్భంగా జూట్ తో తయారుచేసి ప్రదర్శించిన పలు రకాల ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి, భారత ప్రభుత్వ టెక్స్ టైల్ మంత్రిత్వశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నిశాంత్ జె. మెత్రాస్, అసిస్టెంట్ డైరెక్టర్ దివ్యారావు, టెక్స్ టైల్ కమిటి క్వాలిటి అశ్యూరెన్స్ అధికారి సి. సతీష్ కుమార్, టెక్స్టైల్స్ కమిటీ ఇన్చార్జ్ . శిరీష , డిఆర్డిఓ కౌసల్యాదేవి, జీ డబ్ల్యూఏం సి మెప్మా అధికారులు ఎస్ హెచ్ జీ బృందాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ దరఖాస్తు లు పెండింగ్ లో లేకుండా చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ, మార్చి 7 ,మేజర్ న్యూ సూర్య: ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులలో వాటికి పేమెంట్ జరిగి ప్రక్రియ పూర్తయ్యే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ల ప్రక్రియ పై గ్రేటర్ వరంగల్



మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి మున్సిపల్, కుడా, జిల్లా పంచాయతీ, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్, కుడా, జిల్లా పంచాయతీ శాఖల లో ఇప్పటి వరకూ పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పెండింగ్ కారణాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు ఎన్ని బృందా లను ఏర్పాటు చేశారని, దరఖాస్తుల పరిశీలనలో ఎదురవుతున్న ఇబ్బందుల ను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని వార్డు కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. హెల్ప్ డెస్క్ ల ద్వారా ఎల్ఆర్ఎస్ పేమెంట్ పై ప్రచారం జరగాలన్నారు. కుడా పరిధిలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఎంపీవోలు చర్యలు చేపట్టాలని, పేమెంట్ జరిగిన రెండు రోజుల్లో ఎల్ -1 దశ నుండి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లాలో తాగునీటి సరఫరాపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా లోని గ్రామాలు, ఆవాసాలు సరిపోను తాగునీరు అందుతుందా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్, పరకాల మున్సిపల్ తో పాటు గ్రామాలు ఆవాసాల్లో తాగునీరు సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి



సరఫరాకు సంబంధించి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని తెలిపారు. ఈ వేసవిలో రానున్న రెండు మూడు నెలల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన ప్రణాళికలతో నీటి సరఫరా చేయాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ మల్లేశం, కుడా పిఓ అజిత్ రెడ్డి, సిపిఓ రవీందర్ రడేకర్, డీఎల్పిఓ గంగ భవాని, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ సిపిగా సాయి చైతన్య ఐపీఎస్

### భూపాలపల్లి ములుగు ,వరంగల్ జిల్లాలతో ప్రత్యేక అనుబంధం

### మూడు జిల్లాల్లో నాలుగు సంవత్సరాలకు పైగా పనిచేసిన సాయి చైతన్య

### మేడారం జాతర నిర్వహణలో కీలకపాత్ర



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 07 మేజర్ న్యూస్: శుక్రవారం జరిగిన బదిలీల్లో నిజామాబాద్ సిపిగా పోస్టింగ్ పొందిన పోత రాజు సాయి చైతన్య ఐపీఎస్ కు భూపాలపల్లి ములుగు, వరంగల్ జిల్లాలతో ప్రత్యేక అనుబంధం ఉంది భూపాలపల్లి జిల్లా కొత్తగా ఆవిర్భవించిన తర్వాత ట్రైనీ ఐపీఎస్ జిల్లాకు ఎంపికైన ఆయన గణపురం స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా 2018 మార్చి 22న బాధ్యతలు చేపట్టి మూడు నెలల కాలం గణపురంలో పనిచేశారు. అనంతరం ఆయన గ్రేహౌండ్ ఎస్పీగా వెళ్లారు. ఎ ఎస్ పి గా మొదటి పోస్టింగ్ కాటారంలో పనిచేశారు. తర్వాత ములుగు ఏ ఎస్పీ గా బదిలీపై వెళ్లారు. అక్కడ రెండు సంవత్సరాలకు పైగా పని చేసారు మేడారం జాతర నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.అనంతరం వరంగల్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ డిసిపి గా పదవి బాధ్యతలు చేపట్టారు. కొద్ది కాలమే వరంగల్ లో పని చేసిన అనంతరం హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపి గా బాధ్యతలు చేపట్టారు. సుమారు రెండు సంవత్సరాల పాటు అక్కడ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి జరిగిన ఐపీఎస్ అధికారుల బదిలీల్లో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా పోస్టింగ్ పొందారు. ప్రస్తుతం అదే పోస్టులో కొనసాగుతుండగా శుక్రవారం జరిగిన బదిలీల్లో నిజామాబాద్ నూతన సిపిగా పోస్టింగ్ పొందారు.

## కనీస మద్దతు ధర హక్కు చట్టం చేయాలి




### రైతులకు మేలు కలిగేలా కేంద్ర బడ్జెట్ ఉండాలి

### సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్

### వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్ వద్ద రైతు సంఘం నాయకులు ధర్నా

వరంగల్ మార్చ్ 7 మేజర్ న్యూస్(సూర్య): మోడీ ప్రభుత్వం రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేటర్లకు కొమ్ముకాస్తుందని వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. కిసాన్ మొర్చా నాయకులు సోమిడి శ్రీనివాస్,బాలరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకురాగా వాటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతాంగం పోరాటం చేయడంతో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నామని చెప్పి దొడ్డి దారిన మరొక రూపంలో జాతీయ మార్కెట్ వ్యవసాయ ముసాయిదా బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని,ఇది దేశ రైతాంగానికి గొడ్డలి పెట్టు అని వారు అన్నారు.ఈ బిల్లులో కనీస మద్దతు ధర హక్కు చట్టం గానీ,కొనుగోలు గ్యారెంటీ గాని లేదని ఇది బడా కార్పొరేట్ లు అంబానీ ఆదానీలకు అనుకూలంగా తీసుకు వచ్చిన బిల్లు అని విమర్శించారు.దేశం మార్కెట్ వ్యవస్థను బడా కార్పొరేట్లకు అనుకూలంగా మార్చడమే గాక,చిన్న సన్నకారు రైతులను దెబ్బతీస్తుందని రైతులు సరైన ఉత్పత్తి ధరలు పొందలేరని వారన్నారు. బడ్జెట్లో వ్యవసారంగానికి ఈ సంవత్సరం తక్కువ నిధులు కేటాయించిందని,ఉపాధి హామీ పథకంకు నిధులు తగ్గించడంతోపాటు పని దినాలు తగ్గించిందని వారు ఆరోపించారు.ఎఫ్ సి ఐ,సీసీఐ,నాఫెడ్ లాంటి సంస్థలను ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నదని పేర్కొన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రైతాంగ ప్రజా అనుకూల విధానాలు ప్రవేశపెట్టాలని,లేదంటే రాబోవు రోజుల్లో మరొక పెద్ద రైతాంగ ఉద్యమ కార్యచరణ ఉంటుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు రాచర్ల బాలరాజు,సోమిడి శ్రీనివాస్, గోనె కుమారస్వామి,ఈసంపల్లి బాబు,చిర్ర సూరి,ఇంద్రసేన,సుధమల్ల భాస్కర్ ,కోరబోయిన కుమార్, స్వామి, ఓదెల రాజయ్య,హంసల్ రెడ్డి,సిహెచ్ నరసింహారెడ్డి, అయిత నగేష్,మైదం పాణి తదితరులు పాల్గొన్నా

## గ్రామ పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు చెల్లించాలి



స్టేషన్ ఘనపూర్, మార్చి07,మేజర్ న్యూస్(సూర్య):తమ బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతి సిబ్బంది మండల కార్యదర్శి రావుల జగన్నాథం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంపీడీవో విజయశ్రీకి వినతిపత్రం అందజేశారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తమ వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు.గ్రామ పంచాయతీ సిబ్బందిని రెండవ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరి ప్రకారం చెల్లించాలని కోరారు.జీవో నెంబర్ 51 ను సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీలన్నింటిని కొనసాగించి కారోబార్ లను సహాయ కార్యదర్శులుగా కొనసాగించి అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు.కార్మికులందరికి ఇందిరమ్మ ఇండ్లు అలాగే ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. పంచాయతి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల చెల్లించి ఇన్సూరెన్స్ ఇఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచడంతో పాటు ఆన్ లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి నేరుగావారికి కూడా వేతనాలు చెల్లించాలన్నారు.పంచాయతీల అవసరాల ప్రతిపాధికన కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. చనిపోయిన వారికి అలాగే అనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాసాని పెద్దులు, మారబోయిన కుమార్,వెంకన్న,లక్ష్మి,యాకుబ్,ఉమ,రమ,రేణ తదితరులు పాల్గొన్నారు.



## ఎలుకుర్తిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గీసుగొండ మార్చ్ 7 మేజర్ న్యూస్ (సూర్య) : మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని గ్రామ ప్రత్యేక అధికారి పి.హరి ప్రసాద్ బాబు పిలుపునిచ్చారు.మండలంలోని ఎలుకుర్తి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి హరిప్రసాద్ బాబు ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో సేవలందిస్తున్న మహిళ అధికారులకు,మహిళ పారిశుధ్య కార్మికులకు శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి హరిప్రసాద్ బాబు మాట్లాడుతూ సమాజంలో మహిళలను గౌరవించడం కర్తవ్యంగా భావించాలని ,మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని, ఆర్థిక స్వావలంబన,సాధికారత సాదించాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పోత్సహించేందుకు,హక్కులపై వారికి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడెపాక నరేష్, ఆయుర్వేద డాక్టర్ మైదం రాజు, వెటర్నరీ డాక్టర్ సతీష్, హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సతీష్,అరుణ,ఎ ఎన్ ఎం లు , అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు, మహిళా సంఘాల లీడర్లు,కారోబార్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉమా బిన్నీ రైస్ మిల్లును సీజ్ చేసిన అధికారులు

### మిల్లు యజమాని పై క్రిమినల్ కేసు నమోదు

### రెండు కోట్ల ధాన్యం పక్కదారి పట్టించినట్టు గుర్తింపు



ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 7 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామంలో గల ఉమా బిన్నీ రైస్ మిల్లును శుక్రవారం పౌరసరఫరాల శాఖ అధికారులు సీజ్ చేశారు. రెండు కోట్ల 16 లక్షల 98 407 రూపాయల విలువగల ధాన్యాన్ని రైస్ మిల్లి యజమాన్యం పక్కదారి పట్టించినట్టు అధికారుల తనిఖీలు గుర్తించారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం జిల్లా పౌరసరఫల శాఖ అధికారి రాంపతి, పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ నితీష్, రామచందర్ లతోపాటు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సంయుక్తంగా శుక్రవారం ఉమా బిన్ని రైస్ మిల్లు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ధాన్యాన్ని రైస్ మిల్ యజమాన్యం పక్కదారి పట్టించినట్టు అధికారులు గుర్తించడంతో మిల్లును సీజ్ చేసి మిల్లు యజమాని భూక్య ఉమాదేవి పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. 2023 - 24 ఖరీఫ్ రబీ కాలానికి సంబంధించిన సుమారు 604. 628 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా జాప్యం చేయడంతో ఈ తనిఖీలు నిర్వహించినట్టు తెలిసింది.

# రైతులకు అందుబాటులో ఎరువులు





### అవసరం మేరకే ఎరువులు ఉపయోగించాలి

### ఎఫ్.సి.ఓ మార్గదర్శకాలకు లోబడి నిల్వచేయాలి

### గోదాములను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ

గీసుగొండ మార్చ్ 7 మేజర్ న్యూస్ (సూర్య) : రైతులు అవసరం మేరకే ఎరువులు వినియోగించాలని జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ సూచించారు. శుక్రవారం గీసుగొండ మండలంలోని గొర్రెకుంట గ్రామపరిధిలోని ఎరువులు, పురుగు మందుల గోదాములను జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చ్, ఏప్రిల్ నెలలకు సరిపడా ఎరువులు రైతుంగానికి అందుబాటులో ఉన్నాయని, సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు.రైతులు అవసరం మేరకే ఎరువులను ఉపయోగించాలని, వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులో మాత్రమే వేసుకోవాలన్నారు.గోదాముల్లో ఎరువులను ఎఫ్.సి.ఓ మార్గదర్శకాలకు లోబడి నిల్వ చెయ్యాలని లేకుంటే నోటీసులు ఇచ్చి లైసెన్స్ లను రద్దు చేస్తామని హెచ్చరించారు.అనంతరం స్టాక్ రిజిస్టర్ లను,ఇన్వాయిస్ లను పరిశీలించారు.అనంతరం కోరమండల్ పురుగుమందుల గోదామును తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు.ఇన్సక్టిసైడ్స్ యాక్ట్,1968 ప్రకారం స్టాక్ పాయింట్స్ లో పురుగు మందుల నిర్వహణ చెయ్యాలన్నారు.గడువు ముగిసిన పురుగు మందులను చట్టప్రకారం వేరుగా నిల్వ చేసి లేబ్లింగ్ చెయ్యాలని,కంపెనీలు సంబంధిత పురుగు మందు ప్యాకింగ్ పై తయారీదారు,అమ్మకం దారు,ఉత్పత్తి కి సంబంధించిన వివరాలు స్పష్టంగా ముద్రించాలని అన్నారు.ఈ తనిఖీలో స్థానిక మండల వ్యవసాయ అధికారి పి.హరిప్రసాద్,మార్క్ ఫెడ్ డి.ఎం రజినీకాంత్ రెడ్డి,గోదాము ఇంచార్జి అశ్వాక్ అహ్మద్ ఉన్నారు.

## వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జనరిక్ మందులపై అవగాహన



టేకుమట్ల మార్చి 07 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఆశాజ్యోతి ఆధ్వర్యంలో జనరిక్ మందుల వాడకంపై జన ఔషధ దినోత్సవం సందర్భంగా వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఆశాజ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జనరిక్ మందులపై వ్యాధిగ్రస్తులకు మార్చి ఏడవ తేదీన అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రైవేటు మందుల షాప్ లో లభించే మందుల కంటే జనరిక్ మందులకు 50 నుండి 60 శాతం తక్కువ ధరలో అందుబాటులో ఉంటాయని, ప్రైవేటుగా వాడే మందులు ఎక్కువ ధరకు విక్రయిస్తారని, కనుక షాపులో జనరిక్ మందులను తీసుకొని వాడవచ్చని డాక్టర్ ఆశాజ్యోతి అవగాహన సదస్సు వ్యాధిగ్రస్తులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ మధురిమ, హెచ్ విజయ, ఫార్మసిస్ట్ విద్యాసాగర్, ల్యాబ్ టెక్నీషియన్ బుచ్చి రాములు, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, స్టాఫ్ నర్స్ చిత్ర, డీఈవో బొజ్జపల్లి రమేష్, ఏఎన్ఎం రేణుక వైద్యశాల సిబ్బంది కృష్ణస్వామి సారయ్య,లక్ష్మి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండలంలో ఎక్సైజ్ దాడులు



నెక్కొండ మార్చి 7: ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేట పరిధిలోని నెక్కొండ మండలం మహబూబ్ నాయక్ తండ లో పోలీస్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో 12 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని 800



వందల లీటర్ల చక్కెర పానకం ధ్వంసం చేసి బాణోతు బోధ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి తహసిల్దార్ గవెదుట బైండోవర్ చేయడం జరిగింది. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి నెక్కొండ ఎస్సై మహేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో సమత కళాశాల విద్యార్థుల ఉత్తీర్ణత









తొర్రూర్,మార్చి7 మేజర్ న్యూస్ (సూర్య) :స్థానిక పట్టణంలోని సమత డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ప్రతిభ కనపరిచారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో బుధవారం విడుదల చేసిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో సమత డిగ్రీ కళాశాల విద్యార్థులు 57% ఉత్తీర్ణత సాధించారని సమత డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఉత్తీర్ణత సాధించిన వారిలో తృతీయ సంవత్సరం ఐదవ సెమిస్టర్ లో బి జెడ్ సి లో ఏరుకొండ భవ్య శ్రీ 8.60 జిపిఏ, బి ఎస్ సి లో అంగిరేకుల శిరీష 8.20 జిపిఏ, బికాంలో బొజ్జ ప్రవల్లిక 8.35 జీపీఏ, బిఏ లో వేర్పుల వేణు (రేగుల) 7.61 జిపిఏ సాధించారు. ఈ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన తృతీయ, ద్వితీయ, ప్రధమ సంవత్సర విద్యార్థినీ, విద్యా ర్థులను కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి,ప్రిన్సిపాల్ వెంకన్న,అధ్యాపక బృందం అభినందించారు.

## ట్రైబల్ జర్నలిస్ట్ సభ్యులకు శిక్షణ విషయంలో సహకరిస్తాం

### ఐటిడిఏపిఓ చిత్రా మిశ్రా

ఏటూరునాగారం. మార్చి 7మేజర్ న్యూస్ సూర్య: ట్రైబల్ జర్నలిస్టులకు ట్రైనింగ్ ఇవ్వడానికి ఐటిడిఏ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఏ ఏటూరునాగారం పిఓ చిత్రమిశ్రా అన్నారు. నూతనంగా ములుగు జిల్లాలో ఏర్పడిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోత్,వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం ఐ టి డి ఏ లో పిఓ చిత్రా మిశ్రా ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించిన ఆమె జిల్లాల యూనియన్ అసోసియేషన్ సభ్యులు డిపిఆర్ఓ తో సమన్వయంగా మెలుగుతూ ప్రణాళికను సిద్ధం చేసి అందిస్తే తదనగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా జిల్లాల కలెక్టర్ల అనుమతి తీసుకోవాల్సి





ఉంటుందన్నారు దీంతోపాటు ఐటీడీఏ తరపున జర్నలిస్టులకు అందించే ప్రోత్సాహకాల విషయంలో బైలా ప్రకారం నడుచుకుంటామన్నారు. నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వై జంక్షన్ సమీపంలోని బిఆర్ గార్డెన్లో జరిగిన సమావేశంలో రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకట్ బానోత్, వెంకన్న మాట్లాడారు ఈనెల 14వ తేదీ వరకు సభ్యత్వాల నమోదు ప్రక్రియను పూర్తి చేసినట్లయితే భీమా కంపెనీ తో మాట్లాడి ఐదు లక్షల ప్రమాద బీమా సభ్యులకు అందేలా ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ట్రైబల్ జర్నలిస్టులకు సమస్య వచ్చినట్లయితే వెంటనే సమాచారం అందించాలని సంబంధిత సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు ట్రైబల్ జర్నలిస్టులంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కమిటీ, నాయకులు జిల్లా గౌరవాధ్యక్షులు, భూక్య సునీల్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కుచ్చంటి ,చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు, పూనెం, ప్రతాప్, కోశాధికారి తుర్స,చంటి, వర్కింగ్ ప్రెసిడెంట్, సుధాకర్, ఏటూరునాగారం డివిజన్ కమిటీ అధ్యక్షుడు రవీంద్రనాథ్, కార్యదర్శి శివలింగ ప్రసాద్, కేతిరి, బిక్షపతి, బానోత్ యోగి, లక్ష్మీనారాయణ రావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ , మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య: బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని హనుమకొండ జిల్లా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సునీతలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఫ్లోరెన్స్ నైటింగెల్ చిత్రపటానికి కలెక్టర్ ప్రావీణ్య, డాక్టర్ రాంకుమార్ రెడ్డి, సునీత లు పూలమాల వేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అమ్మాయిలు పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. బాలికలు ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. విద్యార్థినుల చదువులు, ఉద్యోగాల్లోనూ ముందు నిలవాలన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తాను ఢిల్లీకి వెళ్లి సివిల్స్ కోచింగ్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఉన్నత సేవలు అందించే వృత్తులలో నర్సింగ్ ఒకటని, క్లిష్ట పరిస్థితుల్లోనూ





సేవలందించడంలో నర్సుల సేవలు ఎంతో ప్రాముఖ్యమైనవని అన్నారు. మహిళా దినోత్సవం నేపథ్యంలో కళాశాల విద్యార్థినులు అద్భుతంగా నృత్యాలు చేశారని, మహిళా దినోత్సవ ఏర్పాట్లు చాలా బాగున్నాయని తెలిపారు. కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు శక్తిమంతులు, ధైర్యవంతులు అని అన్నారు. మహిళలు ఎంతో మంది ప్రపంచ వ్యాప్తంగా భిన్న రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. పురుషులతో సమానంగా మహిళలు వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమేనని అన్నారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు వివిధ రంగాలలో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. విద్యార్థినులు ఉన్నత స్థానం సాధించాలని ఆకాంక్షించారు.మహిళా దినోత్సవ నేపథ్యంలో కళాశాల విద్యార్థినులు స్పందిస్తూ తమ తల్లినే స్ఫూర్తి అని పేర్కొన్నారు. తాము జీవితంలో లక్ష్యం చేరేందుకు తల్లి ప్రోత్సాహంతో ముందుకు సాగేలా స్ఫూర్తినిస్తుందన్నారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.మహిళా దినోత్సవం నేపథ్యంలో నర్సింగ్ కళాశాల విద్యార్థినులు మహిళల గొప్పదనం తెలియజేస్తూ ప్రదర్శించిన నృత్యాలు కేరింతలు పెట్టించాయి. నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

---

## ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం

# పకడ్బందీగా అమలు చేయాలి

### రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్

వరంగల్, మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య: ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ అన్నారు.శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ 2020 క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజుతో పాటు ప్రో- రాటా ఓపెన్ స్పేస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు.నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని తెలిపారు.ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90 శాతం రిఫండ్





అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10 శాతం ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా ,మండలం ,గ్రామం, సర్వే నెంబర్ విస్తీర్ణం, లేఔట్ లోని మొత్తం ప్లాట్లు క్రయ ,విక్రయ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్లు సంవత్సరం వంటి అనేక వివరాలతో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్సో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 41,422 అందులో 15,341 ఆమోదించడం జరిగింది, 199 దరఖాస్తులకు చెల్లింపు చేయడం జరిగిందన్నారు, మిగతా దరఖా స్తులు ప్రాసెస్ లో ఉన్నాయని, ప్రజలలో అవగాహన కల్పించి, త్వరలో దరఖాస్తులు పరిశీలించి పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్ జోనా, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి లు ముఖ్య అతిథి గా పాల్గొని మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ స్త్రీ- పురుషులు ఇద్దరు బండి చక్రాల్లాంటివారని మహిళలు సెన్సిటివ్ కాదని రాణి రుద్రమల ఇంట్లో ,కార్యాలయ విధి నిర్వహణ లో నిబంద్దత గా ఉంటారని అన్నారు.మహిళలు అనగానే సానుభూతి,త్యాగాలకు ప్రతీక ఒకప్పటి మాట ప్రస్తుతం కొన్ని సమయాలలో కటినత్వన్ని ప్రదర్శించక తప్పదని కలెక్టర్ అన్నారు.గృహిణి ఆరోగ్యంగా ఉంటే కుంటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.అమ్మాయిలను పెంచే విధానంలో తల్లిదండ్రులు సెన్సిటివ్ అలవాటు చేయడం వలన అమ్మాయిలు సెన్సిటివ్ గా మారుతున్నారని అలా కాకుండా వారిని ధైర్యం, ఆత్మస్థైర్యం కలబోసి రాణి రుద్రమలా పెంచాలని తెలిపారు. వరంగల్ టీఎన్జీవో స్ అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనావయితీప్రకారం వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసినందుకు మహిళా ఉద్యోగ మణులందరికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్టంలో ఎక్కడా లేని విధంగా కేవలం వరంగల్ జిల్లా లోనే కలెక్టర్, అదనపు కలెక్టర్ లతో సహా దాదాపూ 90 శాతం మంది జిల్లా అధికారులు మహిళలే కావడం జిల్లా కు గర్వ కారణంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, అసోసియేట్ అధ్యక్షులు హేమ నాయక్, సిటీ అధ్యక్షులు శంకషి రాజేష్, జిల్లా మహిళా నాయకులు రమాదేవి, తిరుమల, రజిత, సునీత నాయర్, ప్రియాంక, మేఘన, అన్నపూర్ణ, మానస, శ్వేత, కృష్ణవేణి, కవిత, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, వెలిశాల రాజు, దుర్గారావు, నీలిమ, భవాని, భాగ్య, జీనత్, ఉష, మంజుల, కవిత తది తర నాయకులు పాల్గొన్నారు.

# సవాళ్ల ను అధిగమిస్తేనే సాధికారత



## అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత

### ఎస్పీ కిరణ్ ఖరే

### ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 07 మేజర్ న్యూస్: ఆధునిక సమాజంలో మహిళలు సాధికారత సాధించాలంటే సవాళ్లను సమర్ధవంతంగా అధిగమించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ నెల 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోమహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీసులకు, భరోసా, సఖి, సిబ్బందికి ఎస్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు.మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస, వైవాహిక వివాదాలలో



బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, డిపిఓ ఏవో ఫర్హాన, భరోసా కోఆర్డినేటర్ మానస, సఖి కోఆర్డినేటర్ గాయత్రి, ఎస్సై శ్రీలత, జిల్లా పరిధిలోని వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

# రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని...

# తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### నీటి శుద్ధి నాణ్యత పరీక్షలను

### క్రమం తప్పకుండా నిర్వహించాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య: రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని





అన్ని గ్రామాల్లో అధికారులు పర్యటించి నీటి సదుపాయం కల్పించేందుకు కృషి చేయాలని, అలాగే ఓవర్హెడ్ ట్యాంకులను క్లీనింగ్ చేయడం,నీటి శుద్ధి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వర్తించాలని తెలిపారు. వేసవిలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందే గుర్తించి, అక్కడ నీటి సరఫరాను పర్యవేక్షించాలని, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫర చేయాలని అన్నారు. వేసవి లో తాగునీటి సరఫరాలో అంతరాయం, సమస్యలు తలెత్తకూడదని అధికారులను ఆదేశించారు, తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, అనుమతులు పొందుతూ పూర్తి స్థాయిలో మరమ్మతులు నిర్వహించాలన్నారు. సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుతున్న

## మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, మార్చి07,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో బొంకూరి కొమురయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ విధంగా గ్రామంలో ఎవరు మృతి చెందిన కులమత విభేదం లేకుండా నేను సైతం అంటూ ప్రతి బాధిత కుటుంబానికి 5000 లు చొప్పున దాదాపు 350 మందికి ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా గ్రామంలోని వివిధ కులాల ప్రజలు వారు నిర్మించుకునే గుడుల నిర్మాణానికి అందులో నెలకొల్పే దేవతల విగ్రహాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం చేస్తూ ఆపదలో ఉన్నవారికి నేనున్నానని తనవంతు చేయూత నందిస్తూ సుధీర్ రెడ్డి తన మానవత్వాన్ని చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, బొంకూరి యాదగిరి, మారపాక శ్రీనివాస్, మారపాక ప్రభాకర్ , మారపాక యాదయ్య, మారపాక మధుబాబు, మారపాక దేవయ్య, మారపాక సుధాకర్ , మారపాక ప్రభాకర్ , మారపాక శ్రీధర్ , మారపాక నందు ,పాలకుర్తి నాగరాజు ,దామెర శ్రీను, బలిజ రాజు, పులి రవి, బొల్లం నాగరాజు,మేకల అనిల్, కాసర్ల తిరుమలేష్, బూస రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి

## ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్




స్టేషన్ ఘనపూర్,మార్చి07,మేజర్ న్యూస్ (సూర్య):ఈ నెల 16 వ తేదిన నిర్వహించే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చిన తరువాత స్టేషన్ ఘనపూర్ గడ్డ మీద అడుగు పెట్టాలని ఎస్ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ అన్నారు.శుక్రవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో యాకన్న రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి సంవత్సర కాలం దాటిన ఇప్పటి వరకు విద్యార్థులకు రావల్సిన బకాయి స్కాలర్ షిప్ రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.అలాగేఇప్పటి వరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం శోచనీయమన్నారు. 2023వ సంవత్సరం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. నియోజక వర్గంలో మంజూరు అయినా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇప్పటి వరకు ప్రారంభించకాకుండా విద్యార్థుల బంగారు భవిష్యత్తులతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో ఇవ్వకపోవడం వల్ల పేద మద్య తరగతి విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు.తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా పకడ్బందీ చర్యలు

### నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి

### ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

వరంగల్ టౌన్, మార్చి 7 ,మేజర్ న్యూస్ సూర్య: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా నీటి సరఫరా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వేసవిలో బల్దియా పరిధిలోని 66 డివిజన్లో మంచినీరు సరఫరాకు రూపొందించిన కార్యచరణ ప్రణాళికలపై సమీక్షించి పక్కా గా నిర్వహించుటకు మేయర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మేయర్





మాట్లాడుతూ వేసవి కాలంలో బల్దియా పరిధిలోని దాదాపు పది లక్షల జనాభా కు ధర్మసాగర్ సమ్మర్ స్టోరీ ట్యాంక్ నుండి ఫిల్టర్ బెడ్ ల ద్వారా మంచినీరు అందించనున్న నేపథ్యంలోఇటీవల తాను ధర్మసాగర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను సందర్శించానని, వచ్చే మూడు మాసాలకు వరకునగర ప్రజలకు సరిపడ నీరు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులువాటర్ లెవెల్స్ ను నిత్యం పర్యవేక్షిస్తుండాలని అన్నారు. అవసరమైతే జిల్లా కలెక్టర్ ద్వారా ఇరిగేషన్ అధికారులకు లేఖ రాయాలన్నారు.ఈ సందర్భంగా 66 డివిజన్లో మంచినీటి సక్రమ నిర్వహణకు రూపొందించిన అన్యువల్ మెయింటెనెన్స్, సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రతిపాదనలను డివిజన్ల వారీగా మేయర్, కమిషనర్ లు సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేస్తూ వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.మహా నగరం లోని దేశాయిపేట, కాకతీయ యూనివర్సిటీ, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ల లో ఉన్న మరమ్మత్తులను అత్యవసర ప్రాతిపదికన చేపట్టాలని, అవసరమైన రసాయనాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.గ్రేటర్ వరంగల్ నుండి 66 డివిజన్లో నీటి ఎద్దడి లేకుండా కచ్చితంగా మంచినీరు అందాలని ముఖ్యంగా స్లం ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నీటి సరఫరా జరగాలని, ఉన్న బోర్లను ఫ్లషింగ్ చేయడంతో పాటు నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా జరిగేలా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా గత వేసవిలో మాదిరిగా ముఖ్యమైన కూడళ్ళు, జనావాస ప్రదేశాల్లో తక్షణమే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తూ చలివేంద్రాల నిర్వహణకు వ్యక్తిని నియమించాలన్నారు.సమీక్షలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈలు మహేందర్, రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత, డి ఇ లు, ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ఎదగాలి



పరకాల, మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య: మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ఎదగాలని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ పరకాల కార్యాలయములో మండల పరిధిలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ఎదుగుతున్నారని అయినప్పటికీ కుటుంబంలో ఎవరి పాత్ర వారు పోషించినప్పుడే సుఖ సంతోషాలతో ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ యన్ శ్రీలత, కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఈ టెక్నికల్ అసిస్టెంట్ సుమలత, పంచాయతీ కార్యదర్శులు బి. సుమలత , మహ్మద్ రిజ్వానా, కంప్యూటర్ ఆపరేటర్ అనిత, ఫీల్ అసిస్టెంట్ గడ్డం కోమల లను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో ఈసీ రజనీకాంత్ పంచాయతీ కార్యదర్శులు ఫీల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడిన సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలి

### జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వీ



స్టేషన్ ఘనపూర్,మార్చి07,మేజర్ న్యూస్(సూర్య): ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు నియోజకవర్గంలోని ధర్మసాగర్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన కుర్సపెల్లి రమేష్ అనే వ్యక్తిని అమానుషంగా చితకబాదిన ధర్మసాగర్ సీఐ ప్రవీణ్, ఎస్సై జానీపాషాలను విధులనుంచి తొలగించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వీ పోలీసు ఉన్నతాధికారులను కోరారు.స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం పృథ్వీ మాట్లాడుతూ సీఐ ప్రవీణ్, ఎస్సై జానీపాషాలు ఎమ్మెల్యేకు ఊడిగం చేయాలనుకుంటే ఉద్యోగం మానేసి భజన చేయాలన్నారు. అంతే కానీ చట్టాన్ని కాపాడే పోలీస్ ఉద్యోగంలో ఉంటూ అధికార పార్టీకి తొత్తులుగా మారి అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణమన్నారు.నిందితుడుపై చట్టప్రకారం కేసు పెట్టి రిమాండ్ చేసే అధికారం మాత్రమే పోలీసులకు ఉందని బాధితుడిపై విచక్షణరహితంగా దాడి చేసే హక్కు లేదన్నారు.కుటుంబ సభ్యులను తిడుతూ బాధితుడిని కించపరిచే విధంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు మహమ్మద్ రజాక్, మునిగాల పవన్, బన్నీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ క్రీడాకారులకు టీ షర్టులు అందజేత

ములుగు రూరల్ , మార్చ్ 7 ( సూర్య మేజర్ న్యూస్ ) : ములుగు జిల్లా సైక్లింగ్ క్రీడాకారులకు శుక్రవారం అసోసియేషన్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ల జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ టీ షర్ట్ లను అందజేశారు. రూ.10వేల విలువగల క్రీడా దుస్తులను జిల్లా సంక్షేమ భవన్ లో డీవైఎస్వో తుల రవీందర్ తో కలిసి పంపిణీ చేశారు. హైదరాబాద్ లో ఈనెల 8న జరుగనున్న రాష్ట్రస్థాయి సైక్లింగ్ క్రీడల్లో ములుగు జిల్లా నుంచి 24మంది క్రీడాకారలుఉ పాల్గొననున్నారు. వారికి ఈ దుస్తులు ఉపయోగపడుతాయని ప్రవీణ్ పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. గెలుపొందిన క్రీడాకారులకు సైకిల్ బహుమతిగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ కోచ్ శ్రీరాం నాయక్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ కోశాధికారి ఎ.మోహన్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# విభిన్న రంగాల్లో రాణిస్తున్న మహిళలు

## సమస్యలు పై మహిళలు ధైర్యంగా పోరాడాలి

## ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ




వరంగల్ లీగల్: మార్చి 7: మేజర్ న్యూస్ (సూర్య) : మహిళలు విభిన్న రంగాల్లో రాణిస్తున్నారని ముందు తరాలతో పోల్చుకుంటే ప్రస్తుత తరం ముందు వరుసలో నిలుస్తున్నారని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బి. నిర్మల గీతాంబ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మల గీతాంబ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు వెనుకబడి లేరని, అన్ని రంగాల్లో ముందు నిలుస్తున్నారని, ముందు తరాలతో పోల్చుకుంటే విభిన్న రంగాల్లో ముందు వరసలో ఉన్నారని కలెక్టర్లు, పోలీస్, తదితర ఎన్నో ఉద్యోగాలు మొదలుకొని ఆకాశం వరకు మహిళలు ఎన్నో అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందు వరుసలో నిలుస్తున్నారని అన్నారు. మహిళలు ఎందులోనూ తీసి పోలేరని ఉద్యోగాలు,బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, అందుకు కలెక్టర్లు, తదితర ఎంతోమంది ఉద్యోగులే నిదర్శనమని అన్నారు. ఒకరికొకరు గౌరవించుకున్నప్పుడే సమాజం ఎంతో ముందుకు వెళుతుందని, సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు ధైర్యంగా పోరాడాలన్నారు. మహిళలు జీవిత మార్గంలో లక్ష్యాన్ని కష్టపడి సాధించాలని, అలా మనం కష్టపడి సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నప్పుడు ఎంతో సంతోషంవేస్తుందన్నారు. విభిన్న రంగాలలో రాణిస్తున్న మహిళలు మరెంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్నో అవరోధాలను దాటి ఉన్నత స్థానంలో నిలిచినందుకు మహిళా అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి మహిళా ఒక రోల్ మోడల్ అని, సమాజంలో పురుషులే మహిళా దినోత్సవం నిర్వహించినప్పుడే అసలైన మహిళా దినోత్సవం అని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులను ప్రోత్సహించినప్పుడు మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తారని, మహిళలు భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్, కల్చరల్ పోటీలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారని ,ఈ సందర్భంగా మహిళా అధికారులు, ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో, కుటుంబ వ్యవస్థలో మహిళలే కీలకమని, పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని, సమాజంలో స్త్రీల పట్ల వివక్షను రూపుమాపే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలన్నారు. అనంతరం టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించామని ,వివిధ పోటీలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారని, వివిధ బాధ్యతలలో ఎంతో ఒత్తిడి ఉండే మహిళా ఉద్యోగులకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా మరింత ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్లో కీలక బాధ్యతల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య లను శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళా ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, మహిళా అధికారులు నీరజ, అనురాధ, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కలెక్టరేట్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డిసిపి గా జనార్ధన్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన క్రైమ్ డీసీపీ గా బి. జనార్ధన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్ కో విభాగంలో అదనపు ఎస్పీ గా పని పనిచేస్తున్న జనార్ధన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎస్.పి గా పదోన్నతి కల్పిస్తూ వరంగల్ క్రైమ్ డీసీపీ నియమించింది. జనార్ధన్ గతంలో ఎస్.ఐ, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్, ఏసీపీ గా వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పనిచేశారు.



## పరకాల మండల ప్రత్యేక అధికారి గా డాక్టర్ విజయ భాస్కర్

పరకాల, మార్చి 07, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మం డల ప్రత్యేక అధికారిగా డాక్టర్ కె. విజయ భాస్కర్ ను నియమిస్తూ ఉత్వర్వులు జారీగా శుక్రవారం డాక్టర్ కె. విజయభాస్కర్ పరకాల మండలప్రత్యేక అధికారిగా భాధ్య తలు చేపట్టారు. పరకాల మండల ప్రత్యేక అధికారి గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ కె. వెంకటనారాయణ జా యింట్ డైరెక్టర్గా పదోన్నతి పై ఖమ్మం జిల్లాకు వెళ్లినందున వారి స్థానంలో జిల్లా పశు వైద్యాధికారిగా చేపట్టిన డాక్టర్ కె. విజయ భాస్కర్ కు పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు, పర్యవేక్షకులు సిహెచ్ శ్రీలక్ష్మి లు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె. విజ య భాస్కర్ మా ట్లాడుతూ మండలంలో ఏలాంటి స మస్యలు ఉన్న తమ దృష్టికి తీసుక రావాలన్నారు. సాధ్యమైనంత వరకు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



# ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం

# పకడ్బందీగా అమలు చేయాలి

**రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్**

**మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు, ఓపెన్ స్పెస్ ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ**

**సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి**

**ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ**

హనుమకొండ ,మార్చి 7 ,మేజర్ న్యూస్ సూర్య: ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ అన్నారు.శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పై రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ 2020 క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజు తో పాటు ప్రో- రాటా ఓపెన్ స్పెస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ, నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని తెలిపారు.ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90 శాతం రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి






సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10 శాతం ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా ,మండలం ,గ్రామం, సర్వే నెంబర్ విస్తీర్ణం, లేఔట్ లోని మొత్తం ప్లాట్లు క్రయ ,విక్రయ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్లు సంవత్సరం వంటి అనేక వివరాలతో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా వాట్స్ అప్ గ్రూపులు తయారు చేసి ప్రతి దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 82, 332, అందులో 29,517 ఆమోదించడం జరిగిందని, 3089 దరఖాస్తులకు చెల్లింపు చేయడం జరిగిందన్నారు. మిగతా దరఖాస్తులు ప్రాసెస్ లో ఉన్నాయని, ప్రజలలో అవగాహన కల్పించి, త్వరలో దరఖాస్తులు పరిశీలించి పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ , సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

**చల్వాక కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షులు చిటమటరఘు**



ఏటూరునాగారం. మార్చి 7.మేజర్ న్యూస్ సూర్య : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాలమేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలోశుక్రవారం వారం రోజున ఏటూరునాగారం మండలంలోని చల్వాక గ్రామ పంచాయతీలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరవేయడమే లక్ష్యంగా 20 ఇండ్లకు ఒక కార్యకర్త బాధ్యతగా తీసుకొని పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,రాష్ట్ర ఆర్.టీ.ఎ. డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, మాజీ సర్పంచులు చింత రమేష్, పలక చిన్నన్న,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్,పడిదాల సారయ్య,కందుకూరి రతన్, వాసం రాంబాబు, రాంబాబు,ఆలం నాగరాజు,విశ్వనాధం, జాడి సత్యనారాయణ,పడిదాల లక్ష్మీనారాయణ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి, మార్చి 7(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని జింకురామ్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుగులోత్ నంక్కు ఆనారోగ్యంతో మరణించగా శుక్రవారం ఆమె పార్థివ దేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య



నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల ఎస్టి సేల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్,చెవ్వు కాశీనాథం,గిరి గాని రాజు, గుగులోతు యాకుబ్,గుగులోతు శ్రీనివాస్,గుగులోత్ శ్రీను, గుగులోత్ ప్రశాంత్,గుగులోత్ మోహన్,గూగులోతు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్ల కొత్తూరు-కొండాయి లో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం

# జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**త్వరలోనే దొడ్ల కొత్తూరు హై లెవెల్ బ్రిడ్జి పనులు ప్రారంభం**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు**



ఏటూరునాగారం. మార్చి 7మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలంలోని దొడ్ల కొత్తూరు రోడ్డు పైన ఉన్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 16 కోట్ల నిధులు మంజూరు చేసిందని మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. ప్రత్యేక చొరవ చూపి మం జూరు చేయించిన మంత్రి సీతక్క ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపినారు. భారీ వర్షాల నేపథ్యంలో పాత హై లెవెల్ బ్రిడ్జి కూలడంతో స్పందించిన మంత్రి సీతక్క హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం 16 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి సీతక్క మంజూరు చేశారు.


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

TRANSPORT, ROADS AND BUILDINGS (R.II) DEPARTMENT

ORDER:

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

(FORWARDED BY ORDER)

### పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ జంగా రూపా రాణి



ఇనుగుర్తి, మార్చి 07, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతుండడంతో స్థానిక మండల విద్యాశాఖ అధికారి జంగా రూపా రాణి శుక్రవారం పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు సిద్ధమై ఉండాలని,ఈ సంవత్సరం నుండి పదవ తరగతి పరీక్ష ఫలితాలు గ్రేడింగ్ విధానంలో కాకుండా మార్కుల రూపంలో వెలువడతాయని అన్నారు.అంతేగాక ఈ సంవత్సరం మొదటిసారిగా 24 పేజీల బుక్ లెట్ ను తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టబోతుందని, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రాన్ని నింపడానికి అవగాహన కోసం ప్రీ ఫైనల్ పరీక్షల్లో గణిత శాస్త్రం మరియు ఇంగ్లీష్ పరీక్షలకు ఓఎంఆర్ పత్రాన్ని అందిస్తామని అన్నారు.

## మహిళా సదస్సును జయప్రదం చేయండి



కేసముద్రం,మార్చి 7, మేజర్ న్యూస్ (సూర్య): మహిళా దినోత్సవ సందర్భంగా మార్చి 8న నిర్వహించనున్న మహిళా సదస్సుకు మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య, కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు నిచ్చారు.శుక్రవారం కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా సదస్సు కరపత్ర ఆవిష్కరణ జరిగింది. అనంతరం జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ.. మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా శాఖ నిర్వహించనున్న మహిళా సదస్సుకు ఉపాధ్యాయినీలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. "దశాబ్దాల పోరాటాలు-మహిళాభ్యుదయ పరిణామాలు" అనే అంశంపై తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత అదనపు కార్యదర్శి , రచయిత జూపాక సుభద్ర ప్రసంగించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య ,ఉపాధ్యాయులు సుధాకర్,రమేష్, శ్రీనివాస్,అప్పాల నాగరాజు,శిరీష,రోజా రాణి ,పద్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తమ పంటలను కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలి...

### పంట పూర్తిగా ఆరిన తర్వాతనే మార్కెట్ కు విక్రయానికి తేవాలి కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం,మార్చి 7, మేజర్ న్యూస్ (సూర్య): రైతు సోదరులు తాము పండించిన పంటలను కల్లాల్లోనే ఆరబెట్టు కోవాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు. శుక్రవారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. రైతు సోదరులు తాము పండించిన మొక్క జొన్న, వరి ధాన్యం,పత్తి తోపాటు ఇతర పంటలను తమ కల్లాల వద్దనే ఆరబెట్టు కొని, చెత్త చెదారం,తాలు, మట్టి పెల్లలు,తేమ లేకుండా శుభ్రం చేసుకొని మార్కెట్ కు విక్రయానికి తెచ్చి గరిష్ట మద్దతు ధర పొందాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు పాటించి మార్కెట్ కు విక్రయానికి తెచ్చిన పంటలను మాత్రమే లోనికి అనుమతించి,టెండర్ వేయబడుతుందని,అట్టి సరుకులకు మాత్రమే గరిష్ట మద్దతు ధర లభిస్తుందని రైతులు విషయాన్ని గమనించాలని కోరారు. తేమతో ఉన్న మొక్క జొన్నలను మార్కెట్ కు తెచ్చి మార్కెట్ ఆవరణలో ఆరబోయడం వల్ల ఇతర రైతులు ఇబ్బందులు పడుతున్నారని,ఇతర రైతులను ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు కల్లాల్లో పూర్తిగా ఆరిన మొక్కజొన్నలను మాత్రమే విక్రయానికి తేవాలని కోరారు.

**దళారులకు విక్రయించి మోసపోవద్దు...**

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారులకు, లైసెన్సు లేని ఇతర ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి మోసపోవద్దని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి రైతులకు సూచించారు. రైతులు తమ పంటలను నేరుగా మార్కెట్లో విక్రయించి మద్దతు ధర పొందాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు,మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సీజన్ లో వేసిన పంటలపై సమీక్షా సమావేశం




కేసముద్రం,మార్చి 7, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం కేసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దామోదర్ అధ్యక్షతన 2024- 25 సంవత్సరంలో యాసంగి సీజన్ లో వేసిన మొక్క జొన్న,వరి పంటల మీద వ్యవసాయ శాఖ, ఇరిగేష న్ శాఖ అధికారుల తో సంయుక్తంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దామోదర్ మాట్లాడుతూ..కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలో యాసంగి సీజన్ లో చెరువులు,బోర్లు,బావులు, ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా సాగు చేసిన వరి పంట చిరుపొట్ట దశలో,మొక్క జొన్న పంట హార్వెస్టింగ్ స్టేజిలో ఉన్నందున రైతు సోదరులు మండలాలలో ఉన్నటువంటి అన్ని నీటి వనరులను ఉపయోగించు కొని వరి పంటను పండించుకోవాలని సూచించారు.అదేవిధంగా కేసముద్రం మండల వ్యవసాయాధికారి బి.వెంకన్న మాట్లాడుతూ...కేసముద్రం మండలంలో యాసంగి 2024-25 సీజన్లో, 11385 ఎకరాలలో వరి సాగు చేసినట్లు, ఇనుగుర్తి మండలంలో 5100 ఎకరాలలో వరి సాగు అయిందని తెలిపారు. కేసముద్రం మండలంలో మొక్కజొన్న 8250 ఎకరాలలో, ఇనుగుర్తి మండలం లో 4525 ఎకరాలలో సాగు అయిందని వారు తెలిపారు.మొక్కజొన్న పంట ఇప్పటికే కోత దశకు వచ్చినందున మొక్కజొన్న పంటకు వినియోగించే సాగునీరును వరి పంటకు మళ్ళించి ఈ యాసంగి సీజన్లో వేసినటువంటి వరి పంటను కాపాడుకోవాలని సూచించారు. ఇంకొక నెల రోజుల్లో వరి పంట కోతకు వస్తుంది కాబట్టి ప్రస్తుతము యాసంగి సీజన్లో ఉన్న నీటిని, కాలువల ద్వారా గాని, పైపుల ద్వారా గాని, కమతాలవారీగా మడి మడికి నీటిని ఇచ్చుకొని, ఎక్కువ నీరు వృధా కాకుండా వరి పంటను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న రైతులకు సూచించారు.ఇరిగేషన్ అధికారి రూప్ కుమార్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా ఈనెల 10వ తారీకు నుంచి 16వ తారీకు వరకు మొదటి విడతగా,ఈనెల 24 నుంచి 31 వరకు రెండో దఫాగా నీటిని విడుదల చేస్తారని తెలిపారు.ఉన్న నీటిని పూర్తిస్థాయిలో సద్వి నియోగం చేసుకోవాలని, బావులలో,బోర్ల ద్వారా,చెరువు కింద ఉన్నటువంటి నీటిని పంటకు అవసరం మేరకు మాత్రమే వినియోగించి వరి పంటను కాపాడు కోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డి.టి ఎర్రయ్య పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై ఆశ వర్కర్ల ధర్నా




ఇనుగుర్తి, మార్చి 07, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్డుపై తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ మరియు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించినారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో దుబ్బ రాజన్న జాతర సందర్భంగా ఫిబ్రవరి 27న ఒడ్డే లింగాపూర్ కు చెందిన దళిత మహిళ అయిన ఆశ వర్కర్ విధులు నిర్వహించుకోని ఇంటికి వెళ్తుండగా మార్గం మధ్యలో అగాంతకుడు ఆమెను బెదిరించి బైకుపై తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడగా ఈ విషయంపై బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఇప్పటి వరకు పోలీసులు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఒక నిరుపేద దళిత మహిళ ఫిర్యాదు చేసినప్పటికి,లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే స్పందించి ఆశ వర్కర్ మీద లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ మండల అధ్యక్షురాలు స్వరూప,సుజాత,లక్ష్మి,విజయ,లలిత,మంజుల,బుజ్జి,సునీత,అరుణ,సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఆవుల వెంకన్న,సిఐటియు బిల్డింగ్ రంగం నాయకులు ఎస్కే అమీర్,మట్టపల్లి అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మిర్చి రైతుల పట్ల వివక్ష చూపుతోంది

### రైతు సంఘం మండల నాయకులు వెంకటరెడ్డి

### మిర్చి క్వింటాకు 25000 ప్రకటించాలి



నెల్లికుదురు మార్చి7 మేజర్ న్యూస్(సూర్య) కేంద్ర ప్రభుత్వంమిర్చి రైతుల పట్ల వివక్ష చూపుతోందని తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు తూటి వెంకటరెడ్డిఅన్నారు.శుక్రవారం మండలంలోని శ్రీ రామగిరి,వెంకటాపురం,రాజుల కొత్త పెల్లిగ్రామాలలోకివెళ్లిసిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి బైసా స్వామి సీనియర్ నాయకులు చిర్ర వెంకన్న రైతులతో చర్చించివారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూరైతులు పండిస్తున్న మిర్చి పంట ఎకరాకు1,60,000 పెట్టుబడి అవుతుందని,ఆ పంటలకు మచ్చ తెగులువైరస్ రావడంతో రైతుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వం మిర్చి పంట ఎకరకు 11,500ప్రకటించి రైతులకష్టానికిఫలితం లేకుండా చేస్తుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతే రాజు అంటూరైతుల నడ్డి విరుస్తున్నారనికేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల చూపుతున్న వివక్షతను వ్యతిరేకిస్తూమిర్చి పంట ఎకరాకు 25000 ప్రకటించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొండేటి శంకర్ రెడ్డి,మిషన్ యాకయ్య,శ్రీనివాస్,బిక్షం,ఎల్ల గౌడ్,నరసయ్య,వెంకన్న,నగేష్,యాదగిరి,శ్రీరాంనరసయ్య,సునీత,రామతార ,శోభ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతోనే సమాజాభివృద్ధి



కేసముద్రం,మార్చి 7, మేజర్ న్యూస్ (సూర్య):కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా అంతర్జాతీ య మహిళా దినోత్సవం పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు రాచకొండ ఏకాంబరం అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు కే.పార్వతి,ఎస్.రాధ, స్వీపర్ గా పనిచేస్తున్న లక్ష్మమ్మ ను ఘనంగా సత్కరించి,వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఏకాంబరం మాట్లాడుతూ..మహిళ లేనిదే సృష్టి లేదని, మహిళలతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో ఆ సమాజం మాత్రమే ఆరోగ్యకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం బి. సత్యనారాయణ,తండ సదానందం, వేముల నాగేందర్, రాగి బిక్షపతి, మహంకాళి ఏకాంబరం, రాజేంద్ర చారి, బాలాషౌ రెడ్డి, మార్గం శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్,వి.రాము,జుబేర్ అలీ, నాగరాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మరిపెడ,మార్చి 07,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం లోని మరిపెడ, ఉల్లేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ అంత రాయం ఉదయం 9గంటల నుండి ఉదయం 10:30 గంటలవరకు ఉంటుందని మరిపెడ విద్యుత్ శాఖ ఏఈ పావని తెలిపారు.శుక్రవారం ఆమె మాట్లాడుతూ మరిపెడ,ఉల్లేపల్లి సబ్ స్టేషన్ లలో మరమ్మతులు చేపట్టన్నునారని తెలిపారు. సరఫరా లో అంతరాయం ఉంటుంది కాబట్టి ఆయా గ్రామాల లోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్

**- దేశానికి ఒక రోల్ మాడల్గా పోలీస్ స్కూల్**

**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**-స్కూల్ వెబ్సైట్తో పాటు సమగ్ర సమాచారంతో కూడిన బ్రోచర్ ఆవిష్కరణ**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 7,మేజర్ న్యూస్ (సూర్య ):సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ ను కూడా దేశానికి ఒక రోల్ మోడల్గా ఉండేలా పిల్లలను తీర్చిదిద్దేల ఈ స్కూల్ ఉంటుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.తెలంగాణ పోలీసు కుటుంబాల పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్కు సంబంధించి వెబ్సైట్ https://yipschool.in ను పోలీస్ స్కూల్ వెబ్సైట్తో పాటు సమగ్ర సమాచారంతో కూడిన బ్రోచర్ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విడుదల చేశారు.2025-26 విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లలో పోలీసు అమరుల కుటుంబాల పిల్లలకు మొదటి ప్రాధాన్యత. పోలీస్ కుటుంబాలు మరియు సాధారణ పిల్లలకు స్కూల్ అడ్మిషన్స్ జరుగుతయాన్నారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంభించాలని, క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించడం స్కూల్ ప్రత్యేకత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్,ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, ఆర్.ఐ లు సోములు, భాస్కర్, ఐటీ సెల్ ఎస్.ఐ అరుణ్, సిబ్బంది శ్రీధర్ మరియు రవి పాల్గొన్నారు.

## ఖాతాదారులకు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించాలి






**డిఎస్పీ తిరుపతి రావు**

**-బ్యాంకర్ల సమావేశంలో డిఎస్పీ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 7,మేజర్ న్యూస్ (సూర్య ):ఖాతాదారులకు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించాలని బ్యాంకర్లకు డిఎస్పీ తిరుపతి రావు సూచించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఏ స్ ఆదేశాల మేరకు శుక్రవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు బ్యాంకర్స్ తో సైబర్ మోసాల పై మరియు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా డిఎస్పీ తిరుపతి రావు మాట్లాడుతుబ్యాంకర్లు తమ ఖాతాదారులకు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించాలని బ్యాంక్ ఖాతాల పాస్ వర్డ్స్ మరియు ఓటీపీ లు ఎవరికి పడేతే వారికి ఇవ్వకుండా ఖాతాదారులు జాగ్రత్త పడేలా చూసే బాధ్యత బ్యాంకర్ల పై ఉంటుందని కావున మారుతున్న కాలానును గుణంగా నేరాలు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయని బ్యాంక్ మేనేజర్లు బ్యాంక్ సిబ్బంది కూడా తమ ఖాతాదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా కొన్ని సూచనలు సలహాలు చేశారు.

సైబర్ ఫ్రాడ్ కాల్స్ మోసం జరిగే విధానం: సైబర్ మోసగాళ్లు ప్రముఖ లోన్ సంస్థల పేర్లతో లోన్స్ ఇస్తాం అని చెప్పి మోసాలు చేస్తున్నారు. లోన్ రావాలంటే ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ, ఇతర చార్జీల కింద అమౌంట్ పంపాలని చెప్పి డబ్బులు కాజేస్తారు. సైబర్ మోసగాళ్లు ప్రభుత్వ పథకాల పేరుతో కాల్స్ చేసి మాయమాటలు చెప్పి డబ్బులు కాజేస్తున్నారు. నిజమైన ప్రభుత్వ ఉద్యోగులు మిమ్మల్ని డబ్బులు లేదా బ్యాంకు వివరాలు అడగరు.

సైబర్ మోసగాళ్లు ప్రముఖ సంస్థల పేర్లతో కాల్స్ చేసి మీకు స్క్రాచ్ కార్డ్స్ వచ్చాయని, మా కంపెనీ ఆఫర్స్ ఇస్తుంది అని చెప్పి మోసాలు చేస్తున్నారు. ఏ సంస్థలు ఎలాంటి కాల్స్ చేయవని గుర్తుంచుకోండి.

**జాగ్రత్త సూచనలు :**

గుర్తు తెలియని వ్యక్తులు లోన్ ఇస్తాం అని చెప్తే నమ్మకండి, లోన్స్ కోసం బ్యాంక్స్ ని సంప్రదించండి.మీకు డబ్బులు వచ్చాయి అని చెప్పి మిమ్మల్ని డబ్బులు పంపించమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్లు అని గుర్తించండి.ఆఫర్స్ లేదా స్క్రాచ్ కార్డ్స్ సంబంధించి అధికారిక వెబ్ సైట్ లేదా యాప్ ద్వారా మాత్రమే క్లెమ్ చేస్కోండి https://cybercrime.gov.in/ ద్వారా, 1930 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఏపీకే /ఈ ఎక్స్ ఈ మోసం జరిగే విధానం: (వాట్సాప్ , ఫేస్బుక్ మెసేజెస్ , ఇంస్టాగ్రామ్ అండ్ టెలిగ్రామ్ ) నందు ఎవరైన తెలియని వ్యక్తి నుండి గాని, తెలిసిన ఫోటో ఉన్న ప్రొఫైల్ నుండి గాని ఏపీకే .ఎక్స్ఈ ఫైల్ వస్తే వాటిని డౌన్లోడ్ చేసి ఇన్స్టాల్ చెయ్యకండి.అలాంటి ఏపీకే ఫైల్స్ మీ మొబైల్ కి వచ్చే కాల్స్ మరియు మెసేజెస్ ని సైబర్ మోసగాళ్లకు ఫార్వర్డ్ చేస్తాయి.ఈ ఎక్స్ ఈ ఫైల్స్ మీ కంప్యూటర్ లో వున్న మీ వ్యక్తి గత మరియు బ్యాంకింగ్ కి సంబంధిన పూర్తి వివరాలను సైబర్ మోసగాళ్లకు అందచేస్తాయన్నారు. జాగ్రత్త సూచనలు :అపరిచిత వ్యక్తులు పంపిన లింక్స్ పై క్లిక్ చెయ్యకండి. వాళ్ళు పంపిన ఎలాంటి యాప్స్ ఇన్స్టాల్ చెయ్యకండి. మీ బ్యాంకు వివరాలు మరియు ఓ.టి.పి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకండి.అన్అఫీషియల్ (అనధికార) సోర్స్, థర్డ్ పార్టీ యాప్ స్టోర్స్ నుంచి ఇన్స్టాల్ చేసుకునే యాప్స్ మాల్వేర్ (మాల్వేర్ ) స్పైవేర్ (స్పైవార్క్ ) ఉంటుంది, అవి మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ పాస్వర్డ్లను దోచేస్తాయి.సైబర్ క్రైమ్ ని WWW.cybercrime.gov.in నందు రిపోర్ట్ చేయండిప్రకటనల ద్వారా మోసం జరిగే విధానం:ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విటర్, గూగుల్ ప్లాట్ ఫారమ్స్ వస్తున్నా ప్రకటనలు అన్ని నిజమైనవి కాకపోవచ్చు, వాటిని నమ్మి ముందుగా డబ్బులు చెల్లించి మోసపోకండి.సైబర్ మోసగాళ్లు ఎలక్ట్రోనిక్, బట్టలు మరియు ఇతర నకిలీ ప్రకటనలతో మిమ్మల్ని ఆకర్షించి మెయిల్ ద్వారా కాని మెసేజ్ ద్వారా కాని లేదా ఫోన్ కాల్ ద్వారా కాని మీ బ్యాంకు వివరాలు మరియు ఓటిపి తెలుసుకొని మీ బ్యాంకు ఖాతాలోని డబ్బులన్నీ దోచేస్తారు.కాష్ ఆన్ డెలివరీ పెట్టిన, ముందుగా మీకు నకిలీ లేదా డ్యామేజీ అయిన వస్తువులు పంపించి, మీరే వాళ్ళ కాంటాక్ట్ లోకి వెళ్లేలా చేసి, మీ బ్యాంకు వివరాలు మరియు ఓటిపి తెల్సుకొని డబ్బులు లాగేస్తారు. జాగ్రత్త సూచనలు : నమ్మదగిన వెబ్సైట్స్ నుండి మాత్రమే షాపింగ్ చెయ్యండి. ఆన్లైన్ లో తక్కువ ధర కి వస్తున్నాయి అని కొనుగోలు చెయ్యటానికి మీ క్రెడిట్/డెబిట్ కార్డు వివరాలు తెలియజేసి సైబర్ మోసాలకు గురి కాకండి.అపరిచిత వ్యక్తులు పంపిన లింక్స్ పై క్లిక్ చెయ్యకండి. మీ బ్యాంకు వివరాలు మరియు ఓ.టి.పి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకండి.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సరవయ్య, బయ్యారం సీఐ రవి, డోర్నకల్ సీఐ రాజేష్, బ్యాంకు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి పడి తమిళనాడు వాసి మృతి..



కేసముద్రం, మార్చి 7, మేజర్ న్యూస్ (సూర్య): రైలు నుండి పడి తమిళనాడుకు చెందిన అన్నుకరసన్(33) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన కేసముద్రం, తాళ్లపూస పల్లి రైల్వే స్టేషన్ల మధ్య శుక్రవారం చోటుచేసుకుంది. వరంగల్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం,తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ల మధ్య డౌన్ లైన్ లో 425/18-20 కిలోమీటర్ రాయి వద్ద గుర్తుతెలియని రైలు బండి నుండి పడి అన్నుకరసన్ మృతి చెందినట్లు తెలిపారు.మృతుని వద్ద లభించిన డైరీ ఆధారంగా మృతుని బంధువులకు సమాచారం అందజేసి, మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురిలో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు.

## రానున్నది బిజెపి ప్రభుత్వమే

### జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్

### బలహీన వర్గాల ప్రభుత్వము బిజెపి మాత్రమే

### మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్



పెద్దవంగర మార్చి 7 (సూర్య న్యూస్)కరీంనగర్-మెదక్-అదిలాబాద్-నిజాంబాద్ ఉపాధ్యాయ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలుగా మల్కా కొమురయ్య మరియు అంజి రెడ్డి గెలుపుతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు పెద్దవంగర మండల కమిటీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి విజయోత్సవ సంబరాలు శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్ మాట్లాడుతూ రానున్నది బిజెపి ప్రభుత్వమేనని, త్వరలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు రాబోతుందని అన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రభుత్వము బిజెపి మాత్రమేనని, ప్రతి పేద కుటుంబానికి ఏదో ఒక రకంగా లబ్ధి చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రతి ఒక్కరూ బిజెపి ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారని, రానున్న రోజులలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమే వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల విడుదలైన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఫలితాలలో బిజెపి అభ్యర్థులు గెలుపొందడం హర్షనీయమని, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడానికి ఇదే మార్గదర్శకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు తలారి సోమయ్య, జలగం ఆనంద్, మండల నాయకులు సాయిని రవి, సోషల్ మీడియా కన్వీనర్ కట్టోజు భాస్కర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్, బూత్ అధ్యక్షుడు భానోత్ బాలు, కోట కుమార్, బైన కిరణ్, ముద్రబోయిన శ్రీకాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి



నడికుడ మార్చి 7 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దుప్పటి కోటి తండ్రి కీ శే దుప్పటి జంపయ్య సంవత్సరీకానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై, వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వీరి వెంట కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సిండికేట్.. ఆడిందే ఆట.పాడిందే పాట



### చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

### సిండికేట్ అయ్యారా?

### మద్యం ప్రియుల జేబు గుల్ల చేస్తున్నారా.?

### అధిక ధరలతో మద్యం వ్యాపారుల ఇష్టారాజ్యం

### 20 రూపాయల ఎక్కువ ధరతో బెల్ట్ షాపులకు విక్రయం

### అంతా మేమే చూసుకుంటాం

### వైన్స్ షాపుల యజమానులు

### రిటైల్ మద్యం షాపుల వ్యాపారాలకు అడ్డగోలు లాభాలు

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు

### సోమారపు లింగన్న మాదిగ

దంతాలపల్లి,మార్చి07 (సూర్య న్యూస్) :దంతాలపల్లి మండల పరిధిలో యదేచ్ఛగా సిండికేట్ మద్యం మాఫియా నడుస్తున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు ఏమీ సంబంధం లేనట్టుగా, చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.వైన్ షాపుల యజమానులు అందరు కుమ్మక్కై సిండికేట్గా ఏర్పడి మద్యం మాఫియాకు తెర లేపారాని ఎమ్మార్పిఎస్ మండలం అధ్యక్షుడు సోమారాపు లింగయ్య అన్నారు శుక్రవారం నిరసన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ . వైన్ షాపుల డ్రాలో షాపులు దక్కించుకున్న లిక్కర్ వ్యాపారులు సిండికేట్గా ఏర్పడి బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తూ వైన్ షాపులకు వస్తున్న మద్యం దాదాపు అంతా సిండికేట్ తరలిస్తుండటంతో వినియోగదారుడు బెల్ట్ షాపులలో క్వాటర్ కి 40 రూపాయలు అదనంగా చెల్లించాల్సి వస్తుంది. దంతాలపల్లి మండల పరిధిలో ఉన్న 17 గ్రామపంచాయతీలో 200 పైగా బెల్ట్ షాపులు ఉన్నాయంటే మద్యం సిండికేట్ ఏమేరకు సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.మండలంలో రెండు వైన్ షాపులు దర్శన మిస్తున్నాయి.బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల రిటైల్ మద్యం షాపుల వ్యాపారులకు అడ్డగోలుగా లాభాలు వస్తున్నాయి.అయినా కూడా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు ఏమీ సంబంధం లేనట్టుగా, చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

వైన్స్ షాపులు సిండికేటుగా మారి అధిక ధరలతో విక్రయిస్తున్నా.. బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్నా.. కృత్రిమ కొరత సృష్టించి బీర్లను వైన్స్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు తరలించి అమ్మకాలు చేస్తున్నా.. వారిని అడిగే నాథుడే కరువయ్యాడు. వాటన్నింటినీ నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంపై అనుమానాలతో పాటు,విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ధనార్జనే ధ్యేయంగా..**

ధనార్జనే ధ్యేయంగా మద్యం వ్యాపారులు కుమ్మక్కయ్యారని సిండికేట్గా మారి అధిక ధరలతో విక్రయాలు చేస్తూ మద్యం ప్రియుల జేబులను కొల్లగొడుతున్నారని వాపోతున్నారు.ఎక్సైజ్ శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలలో పలు అనుమానాలకు తావు తీస్తుంది . డిమాండ్ ఉన్న బీర్లకు సంబంధించి మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టించి అక్రమంగా బెల్టు దుకాణాలకు తరలిస్తున్నారని..ఇదే క్రమంలో వైన్స్ దుకాణాల్లో మార్జిన్ ఎక్కువ వచ్చే.. డిమాండ్ లేని బీర్లను మద్యం ప్రియులకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అయినా.. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు చోద్యం చూస్తుండడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇకనైనా ఉన్నత ఉన్నత అధికారులు స్పందించి తగు చెర్యలు తీసుకోకుంటే దశలవారి ఆందోళనలు చేపడుతామని అన్నారు .

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

### -నేడే జాతీయ లోక్ అదాలత్

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ

### - న్యాయసేవాధికార సంస్థ జిల్లా సెక్రటరీ సురేష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి7,మేజర్ న్యూస్ (సూర్య ):దేశవ్యాప్తంగా పెద్దఎత్తున జరిగే జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం మహబూబాబాద్ జిల్లాకోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ అదేశాలమేరకు సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాసేవాధికార సంస్థకు సెక్రటరీ అయిన సురేష్ మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మరియు ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులను కోరారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టుల్లో వేల సంఖ్యలో కేసులు పెండింగ్ లో ఉన్నాయని అన్ని కేసులను సాధారణ పద్ధతిలో పరిష్కరించడం సాధ్యంకాదని, అందుకనే జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించు కుని రాజీపడగలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్,ఎక్సైజ్, విద్యుత్ చోరీ




(దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, మహబూబాబాద్ సబ్ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు దేవేందర్, సర్వయ్య, రాజేష్, రవి కుమార్ మరియు కోర్ట్ కానిస్టేబుల్స్ హాజరయ్యారు.

## కరెంటు తో చేపలు పట్టిన కేసులో 8 మందికి రిమాండ్

# ఎస్సై రమేష్ బాబు

నెల్లికుదురు మార్చి7 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మేచరాజుపల్లిగ్రామ శివారు ఆకేరు వాగులోగతంలో ఫిబ్రవరి 19నఅక్రమంగా 8 మంది ఆకేరువాగులో కరెంటు పెట్టి చేపలు పడుతుండగా వారి ఆజాగ్రత్తతో అప్పటికే వాగులో ఉన్న జాటోతు రెడ్యాకుకరెంట్ షాక్ తగిలిమృతి చెందగా మృతుని భార్య ఇచ్చిన పిర్యాదు మేరకుకేసు నమోదు చేశారు.అట్టి కేసులోనిశుక్రవారంతొర్రూరు సిఐగణెష్ నిందితులు ధరమ్ సోత్ రెడ్య,ధరంసోత్ బికు,గుగులోతు రాజు,గూగులోతూ సోముల,గుగులోతు మోహన్,బాదావత్ తిరుమలేష్,జాటో నరసింహ,జాటోతు నాను వ్యక్తులను రిమాండ్ కిపంపించినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.



## మహిళా ఉపాధ్యాయులకు ఘన సత్కారం

### .ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి

### ఘనంగాస్వయంపరిపాలనదినోత్సవ వేడుకలు



నెల్లికుదురు మార్చి7 మేజర్ న్యూస్(సూర్య) నేటి సమాజంలో అన్ని రంగాలలో ముందున్న మహిళలనుగౌరవంగా చూడాలని ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి అన్నారు.శుక్రవారంమండల కేంద్రంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలోస్వయం పరిపాలన దినోత్సవం వేడుకలనునిర్వహించి,పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నమహిళా ఉపాధ్యాయులను అంతర్జాతీయ మహిళా దినోత్సవంసందర్భంగా ముందస్తుగా శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూవిద్యార్థులు ఉపాధ్యాయులుగాఅనుభూతి చెందివిద్యా బోధన చేయడానికి ఉత్సాహంగా పాల్గొన్నారనిఅన్నారు.మహిళలు ప్రతి రంగంలోఉన్నతంగా రాణిస్తున్నందుకుభారత సమాజానికి గర్వకారణంగా ఎదుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులుఉపేందర్,పుష్పలీలా ,సంధ్య, ఉమారాణి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్సీ పదవులను బీసీలకే కేటాయించాలి

### బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హసన్పర్తి, మార్చి 7, మేజర్ న్యూస్ (సూర్య). త్వరలో ఎమ్మెల్యే కోటాలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చే మూడు ఎమ్మెల్సీ పదవుల్లో రెండు ఎమ్మెల్సీ పదవులను బీసీలకు కేటాయించాలని, బీఆర్ఎస్ పార్టీకి వచ్చే ఒక్క ఎమ్మెల్సీ స్థానాన్ని బీసీలకు కేటాయించి బీసీలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలను అన్ని పార్టీలు కేవలం ఓటు బ్యాంక్ గా వాడుకుంటూ పదవులు మాత్రం అగ్ర వర్ణాల వారికే కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు బీసీలలో చాలా చైతన్యం వచ్చిందని రాష్ట్రంలో బీసీ వాదం బలపడుతుందని 2028 లో రాష్టంలో బీసీ ముఖ్యమంత్రి అయ్యే విదంగా బీసీలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు

నెల్లికుదురు మార్చి 7 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు ఉపాధ్యాయులైతోటి విద్యార్థులకు విద్య బోధించడం చూసి ఉపాధ్యాయులు సంతోషంగా అనుభూతి చెందారని ప్రధానోపాధ్యాయులు గొట్టిముక్కల ఆదిరెడ్డి వనిత అన్నారు.శుక్రవారంమండల కేంద్రంలోని ప్రగతి పబ్లిక్ స్కూల్లో ఘనంగాస్వయంపరిపాలన దినోత్సవ వేడుకలనుప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో విద్యతో పాటు ఆటపాటలతో నిర్వహించి,బహుమతులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డీఈవోగా యశ్వంత్,ఎంఈఓగాసువార్త,ప్రధానోపాధ్యాయులుగాఐషు,ఉపాధ్యాయులుగా కావ్య, వర్ష,అక్షయ,సుమలత,సింగరం లాలస,ప్రవల్లిక, నిఖిల్,అనిల్,అజిత్,వ్యవహరించారని అన్నారు.ఈ



కార్యక్రమంలోఉపాధ్యాయులుఅనిత,ఉష,వజిద,షాహిన,స్వాతి, శ్వేత,స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## చాణిక్య విద్యా నికేతన్ స్కూల్లో ఉమెన్స్ డే వేడుకలు

వరంగల్ ప్రతినిధి మార్చి7 మేజర్ న్యూస్(సూర్య)ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా చాణిక్య విద్యానికేతన్ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.మహిళాలు ఏకమై 1975 సంవత్సరంలో మొదలు పెట్టిన మహిళల హక్కుల పోరాటం1910 సంవత్సరం లో వారి హక్కులు సాధించి, ప్రపంచ వ్యాప్తంగా తమ కంటూ గుర్తింపును సంపాదించుకున్నారు. అదేవిధంగా ఐక్యరాజ్య సమితి లో 193 దేశాలు ఏకతాటి నిర్ణయం తో 1975 మార్చి 8న ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే గా ప్రకటించడం జరిగింది.దాని తో ప్రపంచం నలుమూలలా మహిళా హక్కుల పోరాటం సాగించి, మహిళలు ఓటు హక్కును, ఫ్యాక్టరీ లలో 8 గంటల పని దినాలు, ప్రసూతి సెలవులు, కొఠారి కమిషన్ మహిళలకు విద్య హక్కు,అలాగే 33% రిజర్వేషన్స్ అమలు చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఐద్వ స్టేట్స్ జాయింట్ సెక్రెటరీ మహిళ నాయకురాలు నళిగంటి రత్నమాల,32 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ,



ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళల యొక్క హక్కులు గొప్పతనాన్ని తెలియజేశారు.మహిళలకు నిర్వహించిన ఆటలలో విజేతలకు లహరి ధరణి రమ్యకృష్ణ ఐషా విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో చాణక్య విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ అచ్చ వినోద్ కుమార్ మాట్లాడుతూ మహిళల పోరాటం వృధా కాలేదు పోరాడి సాధించిన వారి హక్కులు గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఫర్నిచర్ పేరుతో పంచాయతీ నిధులు స్వాహా





### ఒక్కో గ్రామం నుండి 20.000 వసూలు

### చేతివాటాన్ని ప్రదర్శిస్తున్న

### మండల పంచాయతీ అధికారి

### అవినీతి సొమ్ము లో ఎవరి వాటా ఎంత..?

నడి కూడ మార్చి 7 మేజర్ న్యూస్ సూర్య: నూతన నడికుడ మండల కేంద్రంలో గత తొమ్మిది నెలల క్రితం బదిలీపై వచ్చిన పంచాయతీ అధికారి ఇన్చార్జి ఎంపీడీవో చైతన్ కుమార్ రెడ్డి పై పలు గ్రామాలలో చేతివాటాన్ని ప్రదర్శించినట్లు డబ్బులు దండుకున్నట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. వివరాలలోకి వెళ్తే నడికుడ మండల పరిషత్ పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న చేతన్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నా బంధువు అంటూ ఇద్దరం ఒక సామాజిక వర్గానికి చెందిన వారమే అనే దుర అహంకారంతో పంచాయతీ కార్యదర్శులను భయభ్రాంతులకు గురిచేసి మండల పరిషత్ కార్యాలయంలో ఫర్నిచర్ కొనుగోలు చేయాలని ఏమైనా అయితే నేను చూసుకుంటానని ఎమ్మెల్యేతో చెప్పిస్తానని గ్రామ అభివృద్ధి కోసం విడుదలైన రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి పలు గ్రామాలలో ఒక్కొక్క గ్రామం నుండి 20వేల రూపాయలు వసూలు చేయడం జరిగిందని పలువురు పంచాయతీ అధికారులు ఆరోపణలు చేశారు. ఆరోపణలు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారికి మండల పంచాయతీ అధికారిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదే కాకుండా పలు గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సమాచారం తెలుపకుండానే నూతన ఇంటి నిర్మాణ పనులకు అనుమతులు ఇస్తూ డబ్బులు దండుకున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి. నూతన నడి కూడా మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వచ్చిన తొమ్మిది నెలలకే నూతన నడి కూడ మండలాన్ని రాష్ట్రంలోనే అవినీతి మండలం గా తీర్చిదిద్దిన ఈ మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ సర్వీస్ రిమూ చేయాలని మరో మండలంలో పదవీ బాధ్యతలు ఇస్తే ఇవే అవినీతి ఆరోపణలకు పాల్పడతారని ఈ అధికారిపై పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని అప్పుడే మండల పరిషత్ కార్యాలయంలో అవినీతి ముగింపు ఉంటుందని పలు ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

## రైతులు పంట సస్య రక్షణ చర్యలు తీసుకోవాలి.

### -ఐ పి ఎం కిట్ల పంపిణీ.

### -అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్.

కురవి మార్చి 7 మేజర్ న్యూస్ (సూర్య ):రైతులు పండించే పంటలో సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్ అన్నారు.శుక్రవారం తిరుమలాపురం గ్రామంలోరైతులకు పొలంబడి కార్యక్రమం ద్వారా పంట శిక్షణ, సాగులో మెలకువలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం.విజయ నిర్మలతో కలిసి ఆయన రైతులకు సమగ్ర సస్య రక్షణ (ఐ పి ఏం )కిట్లను అందించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు వారాల నుండి క్షేత్రస్థాయిలో మిరప పంట సాగు సమయం నుండి పంట కోసే సమయం వరకు పాటించవలసిన పంట సస్య రక్షణ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పురుగుమందులు వాడుతున్నప్పుడు పాటించవలసిన జాగ్రత్తలు రైతులకు పురుగు గుడ్లపై వేప నూనె పిచి కారి,




రెక్కల పురుగు పై నిఘా పెట్టటానికి లింగాకర్షక బుట్టలు, ట్రైకోగ్రామా గుడ్డు పరాన్న జీవి చేసే మేలు తదితర అంశాలను వివరించారు.తెగుళ్ల నియంత్రణకు రైతులు వల ద్వారా ఐపీఎం కిట్లను వినియోగించాలని సూచించారు.రైతులు పం ట సాగు విషయంలో ఎప్పటికప్పుడు వ్యవ సాయాధికారులు, శాస్త్రవేత్తల సలహాలు పాటించాలన్నారు.కార్యక్రమంలోసహాయ సస్య రక్షణ అధికారి బసవన్నప్ప సాంకేతిక వ్యవసాయ అధికారి రాజు, స్థానిక వ్యవసాయ అధికారి గుంటక నరసింహా రావు వ్యవసాయ విస్తరణ అధికారిణి రాజేశ్వరి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలను అండగా ఉంటా
## మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్ ప్రతినిధి మార్చి7 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ తూర్పు బిఅర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శుక్రవారం ఫాదర్ కోలోంబో హాస్పటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న 40వ డివిజన్ కు చెందిన గుడిమల్ల రాజు ను హాస్పిటల్ కు వెళ్ళి పరామర్శించారు. అనంతరం సంబంధిత డాక్టర్ లతో మాట్లాడి తన ఆరోగ్యం విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజు ఆరోగ్య పరిస్థితికి అవసరమైన అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులిగిల్ల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
## మహిళా ఉపాధ్యాయురాలకు ఘన సన్మానం



నడి కూడ మార్చి 7 మేజర్ న్యూస్ సూర్య:నడి కూడ మండలం పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు సతీష్ మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించాలని, అందుకు విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించడం జరిగింది .లింగ సమానత్వాన్ని సాధించాలని లింగ వివక్షత రూపుమాపాలని మంచి ఆశయంతో ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం . అని అన్నారు. మహిళలు విద్య ,వైద్య, వ్యాపారం ,రాజకీయ వంటి అనేక రంగాలలో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారు. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో ,స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకునే స్థాయికి చేరుకొని మహిళా శక్తి ఏమిటో ప్రపంచానికి తెలియజేస్తున్నారని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయురాలు ఉమా ,పద్మ ,కవిత ఆదిలక్ష్మి, ప్రదీప్ ,రాజేష్ మరియు నిరోషా అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి మరియు సూరమ్మలను శైలజ.లను ఘనంగా సత్కరించడం జరిగింది.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







తరిగొప్పుల మార్చి 7 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాలహాప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు రవీందర్ గమాట్లాడుతూ ఆడపిల్లలను ఎదిగేలా తోడ్పడి, అన్ని రంగాల్లో మహిళలు చైతన్యం, సాధికారత సాధించినపుడే దేశాభివృద్ధి సాధ్యమని,మహిళలు తమ సమస్యలను తామే స్వయంగా పరీక్షించుకొని సామాజికంగా అభివృద్ధి పథంలో సాగాలనే ఆలోచన చేయాలని,మహిళలు తల్లిగా, కూతురుగా, చెల్లిగా, భార్యగా అనురాగం, ఆత్మీయత పంచి, బంధం , కుటుంబం , సమాజ భాధ్యత కోసం,తన వారి కోసం ఆహర్నిశలు సహించి శ్రమించే మహిళల పట్ల పురుషులు భాధ్యతను కలిగి ఉండాలని తెలిపారు.హాఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, తాటిపల్లి పద్మ, నాగవెల్లి అనిత, అజహర్ సుల్తానా, మారోజు కవిత శ్రీ, పుప్పాల సుమలత, గొపగొని సంధ్య, ప్రాథమిక పాఠశాల మహిళా ఉపాధ్యాయులు అంగోతు సుజాత , మంజుల తోపాటు గునిగంటి కల్పన ,స్వరూపహాను ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్, తేజావత్ శ్రీనివాస్, ఎం రవి ,పాకాల కుమార్ స్వామి, జంగ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలి





## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్ మాదిగ

పరకాల రూరల్ మార్చి 7 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం కామరెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ హాజరయ్యారు .కామారెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ నాయకులతో డప్పులలతో ర్యాలీని నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూఎస్సీ వర్గీకరణను ఏ బి సి డి లుగా వర్గీకరించండి అని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సూచన చేశారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ద్వారానే ఉపకులాలకు న్యాయం జరుగుతుందని లేకపోతే ఏ బి సి లుగా ఉంటే 57 కులాలకు విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల్లో అవకాశాలు కోల్పోతారని అణగారిన వర్గాలకు కూడా వర్గీకరణ ఫలాలు దక్కాలని ఉద్దేశంతో మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఉద్యమంద్వారా సాధించిన ఫలితాలను కుడి చేత్తో ఇచ్చి ఎడమచేత్తో లాక్ ఉన్నట్టుగా కంచంలో మెతుకుల్ని కాలితో తన్నినట్లుగా అవుతుందని గుర్తు చేస్తూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏ బి సి డిలుగా వర్గీకరించి ఆమోదింప చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు విజయ్ మాదిగకొయ్యడ అఖిల్ తిక్క రాజునాగెల్లి రఘుకొయ్యడ జశ్వంత్ కొమరయ్య కొయ్యడ రాజేష్
శ్రీపతి శివాజీ తిక్క యశ్వంత్ మాదిగలు మరియు కామారెడ్డి పల్లె గ్రామ మాదిగకుల పెద్దలు పాల్గొన్నారు .

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం



కమలాపూర్ మార్చి 07 మేజర్ న్యూస్ సూర్య :- విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉండి పని చేస్తున్నామని సిజిఆర్ఎఫ్ -1 చైర్మన్ వేణుగోపాల చారి అన్నారు. శుక్రవారం కమలాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ట్రాన్స్ఫార్మర్ కాలిపోతే మార్చడంలో కానీ నెట్వర్క్ లో ఏమైనా లోపాలు ఉంటే సరిచేయడంలో కానీ కరెంటు బిల్ లు ఎక్కువ,తక్కువ లు వచ్చిన సమయం లో మండల విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే సిజిఆర్ఎఫ్ కి పోస్ట్ కార్డు ద్వారా కానీ మెయిల్ ద్వారా కానీ నేరుగా హనుమకొండ జిల్లా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేస్తే వెంటనే మండల ఏఈ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఎండాకాలంలో విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి సమస్య ఏర్పడిన మొదటగా మండల విద్యుత్ అధికారికి వాట్సాప్ ద్వారా కాని నేరుగా ఆఫీస్ కి వచ్చి లిఖితపూర్వకంగా ఒక దరఖాస్తు ఇవ్వడం ద్వారా మా వరకు రాకుండా ఇక్కడే సమస్య పరిష్కారం అయ్యే విధంగా ఏ ఈ కృషి చేస్తారని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ప్రతి సోమవారం నిర్వహించే విద్యుత్ ప్రజావాణి ని సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి జి ఆర్ ఎఫ్ టెక్నికల్ మెంబర్ రమేష్, సిజిఆర్ఎఫ్ ఫైనాన్స్ మెంబర్ చరణ్ దాస్, సిజిఆర్ఎఫ్ ఇండిపెండెంట్ మెంబర్ రామారావు, డిఈ సామ్య నాయక్, ఏడిఈ వంశీ, ఏ ఈ రాములు, ఉప్పల్ ఏఈ సంపత్ రెడ్డి, ఎల్కతుర్తి ఏ ఈ సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనరిక్ ఔషదాలనే వాడాలి





**- పేద ప్రజలకు తక్కువ ధరలో అందుబాటులోకి జనరిక్ ఔషధాలు**

**- దేశవ్యాప్తంగా 1500 జనరిక్ ఔషధ కేంద్రాల ఏర్పాటు**

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్**

కమలాపూర్ మార్చ్ 07 మేజర్ న్యూస్ సూర్య :– పేద ప్రజలకు తక్కువ ధరలో మందులు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా దాదాపు 1500 జనరిక్ ఔషధ కేంద్రాలను ప్రధానమంత్రి 2008లో ప్రారంభించారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ అన్నారు. శుక్రవారం జన ఔషధీ దినోత్సవం సందర్భంగా జనరిక్ మందులపై ఆసుపత్రికి వచ్చిన రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాండెడ్ ఔషధాలు అధిక రేటును కలిగి ఉంటాయని వాటిని కొనాలి అంటే పేద ప్రజలకు సాధ్యం కాదని అందుకే జనరిక్ ఔషధాలు బ్రాండెడ్ ఔషధాల కంటే 50 శాతం నుండి 90 శాతం వరకు తక్కువ ధరలో నాణ్యమైన ఔషధాలు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. జన ఔషధీ కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తుందన్నారు. జన ఔషధీ కేంద్రాల ఏర్పాటు చేయాలనుకునే వారికి మొదటి ప్రాధాన్యతగా మాజీ సైనిక ఉద్యోగులు, వికలాంగులు, ఎస్సీ, ఎస్ టి లకు కేంద్ర ప్రభుత్వం అవకాశం ఇస్తుందన్నారు. జనరిక్ మందుల వాడకంపై మార్చ్ ఒకటవ తేదీన కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అవగాహన కల్పించడం కై ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి ప్రారంభించారన్నారు. దాదాపు వారం రోజులపాటు సీనియర్ సిటిజెన్లకు 500 కు పైగా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు అని పేర్కొన్నారు. ప్రజలు జనరిక్ మందులనే వాడాలని తక్కువ ధరలో ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవీందర్, పి హెచ్ ఎన్ లీలావతి, హెల్త్ సూపర్వైజర్ మరియా థామస్, నర్సింగ్ ఆఫీసర్ సరిత, టిబి మోడల్ పర్సన్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, బాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలోఅత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలి

**జిల్లా విద్యాశాఖ అధికారిరవీందర్ రెడ్డి**

**విద్యార్థులకు పరీక్షలపైఅపోహలను తొలగించిన డీఈవో**



నెల్లికుదురు మార్చి7 మేజర్ న్యూస్(సూర్య) రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధికఉత్తీర్ణత శాతాన్నిపొందాలనిజిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని ఆలేరు పాఠశాలలోజరుగుతున్న పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు.అనంతరం విద్యార్థులనుఉద్దేశించి మాట్లాడుతూరాబోయే పరీక్షలలోబుక్లెట్లుఇవ్వడం జరుగుతుందని,బుక్లెట్లో రాయడం చాలా సులువుఅని,అన్ని చదివేటప్పుడు కష్టంగా చదవకుండా ఇష్టంగా అర్థం చేసుకొని చదివితేఎక్కువ కాలంగుర్తుంది పోతుందని అన్నారు.విద్యార్థులందరూ పరీక్షలలోఅత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు.

# అవినీతి పశు వైద్యాధికారి ని వెంటనే సస్పెండ్ చేయాలి

**హసన్పర్తి మండల రైతుల డిమాండ్**

**రెండోసారి విచారణ చేపట్టిన జిల్లా అధికారులు**





హసన్పర్తి, మార్చి 7, మేజర్ న్యూస్ (సూర్య). అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హసన్పర్తి మండల పశు వైద్యాధికారి క్రాంతి డాక్టర్ క్రాంతి వర్మను వెంటనే సస్పెండ్ చేయాలని హసన్పర్తి మండల రైతులు డిమాండ్ చేశారు. అవినీతి ఆరోపణల పాల్పడుతున్న పశు వైద్యాధికారి పై రైతులు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రెండవసారి హసన్పర్తి పశు వైద్యశాలలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె విజయభాస్కర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి శ్రీనివాసులు విచారణ చేపట్టారు. విచారణ సమయంలో మండలం నుంచి సుమారు 50 మంది రైతులు తమ గోడు వెళ్లేబుచ్చుకోవడానికి ఆసుపత్రికి వచ్చారు. డాక్టర్ క్రాంతి వర్మ రైతులకు పశు వైద్య సేవలు అందించడం లేదని, పశువులకు మందులు ఇవ్వడానికి డబ్బులు అడుగుతున్నాడని, టీకాలకు డబ్బులు వసూలు చేస్తున్నారని, ఆస్పత్రికి వచ్చిన రైతుల పట్ల దురుసుగా, అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని, ఆసుపత్రికి సకాలంలో రావడంలేదని రైతులు అధికారుల ముందు తమ గోడును వెలిబుచ్చారు. ఈ అధికారి వలన పశువులను పెంచుకోలేక పశుసంపద కూడా తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారిని ఇక్కడి విధుల నుంచి బహిష్కరించి, అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు విచారణ అధికారులను వేడుకున్నారు. అనంతరం 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు కాశ బోయిన దూడయ్య, రైతు సంఘం నాయకులు మారేపల్లి రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ లు మాట్లాడుతూ.. పశువైద్యాధికారి వలన రైతులు బాగా నష్టపోతున్నారని, పక్క మండలం నుంచి పశువైద్యాధికారి వద్దకు వెళ్లి వైద్య సేవలు చేయించుకుంటున్నారని, అవినీతికి పాల్పడుతున్న ఈ అధికారిపై సమగ్ర విచారణ చేపట్టి తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. అనంతరము రైతులు అవినీతి అధికారిపై విచారణ అధికారులకు మోరండంను సమర్పించారు.

# కడియం శ్రీహరి కక్ష పూరిత రాజకీయాలు మానుకో



ధర్మసాగర్ మార్చి 7 ( మేజర్ న్యూస్) మేము తెలుగుదేశం పరిపాలన లేమని కాంగ్రెస్ పరిపాలనలో ఉన్నామని గుర్తుంచుకొని కడియం శ్రీహరి కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని చిలుక ప్రవీణ్ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిలక ప్రవీణ్ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి ని ఉద్దేశించి మాట్లాడారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం లోని ధర్మసాగర్ మండలంలోని జానకిపురంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కురుసపల్లి రమేష్ కు కడియం శ్రీహరి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకు రక్షణగా ఉండాల్సిన కడియం శ్రీహరి రెడ్డి వర్గీలు ఏర్పాటు చేసుకున్న కడియం యువసేన పేరుతో మాదిగ బిడ్డ పై ఫిర్యాదు చేస్తే పోలీసులకు ఫోన్ చేసి కొట్టించి కక్ష తీర్చుకున్నావా అని అన్నారు. విచక్షణారహితంగా మాదిగ బిడ్డను కొట్టడం శోచనీయమన్నారు. ఎస్సీ నియోజకవర్గంలో రెడ్డిల మద్దతు నువ్వు గెలిస్తే గెలిచి ఉండొచ్చు కానీ నియోజకవర్గం ఎస్సీలదన్న విషయాన్ని కడియం శ్రీహరి గుర్తుంచుకోవాలని హితవు చెప్పారు. నీవు ఏ పార్టీలో ఉన్నావో? నీకే అర్థం కాకుండా ఉందని టిఆర్ఎస్ కండువా కప్పుకొని ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్లోకి వలస వెళ్లి కాంగ్రెస్ కార్యకర్తలని వేలేరు మండలంలో కొట్టించిన ఘనత నీకే దక్కిందన్నారు. నియోజకవర్గంలో కడియం శ్రీహరి గ్రూపు రాజకీయాలు చేస్తూ ఆయన మద్దతుగా లేని యువతను పోలీసులు అండదండతో అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ లో ఉంటే ఎన్నికల్లో ఆ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు, లక్ష ఉద్యోగాలు, పెంచిన పెన్షన్లు, దళితులకు అంబేద్కర్ యోజన పథకం ద్వారా 15 లక్షలు ఇస్తామన్న హామీలపై మాట్లాడాలని అన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు అన్న ఫిర్యాదుతో మాదిగ బిడ్డ అయిన సీఐ చేత మరో మాదిగ నాయకుని కొట్టించి కక్ష తీర్చుకుంటున్నావా అని విమర్శించారు. వయసు మీరిన మీరు రాజకీయాల నుండి తప్పుకుంటే మంచిదని హితవు చెప్పారు. ఈ విషయాలపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామని ధర్మసాగర్ గడ్డపైనే ఉండి సవాల్ చేస్తున్నామని కక్ష పూర్తి రాజకీయాలు మానుకోకపోతే ఇక్కడ నుండే సమాధానం చెప్తామని అన్నారు.

## చిట్యాల రామచంద్రం కుటుంబాన్ని పరామర్శించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**ప్రభుత్వం తరపున పదివేల**



**ఆర్థిక సహాయాన్ని అందజేత**

పాలకుర్తి మార్చ్ 07 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యోధురాలు, చరిత్రలో పేరుగాంచిన చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల రామచంద్రం గురువారం రాత్రి మరణించారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓ వెంకన్న, పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాస్, పాలకుర్తి లో నివాసం ఉంటున్న వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం తరపున అంత్యక్రియలకు రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు మరియు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయసహకారాలు అందిస్తాము అని తెలిపారు.

# వీరనారి చాకలి ఐలమ్మ మనవడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం మృతి



## మాజీ సర్పంచ్ రామచంద్రం మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

## చిట్యాల రామచంద్రం భౌతిక దేహం పై ఎర్ర క్లాతు కప్పి ఘన నివాళులర్పించిన సిపిఎం నేతలు

పాలకుర్తి మార్చ్ 07 మేజర్ న్యూస్ (సూర్య)వీరనారి చాకలి ఐలమ్మ మనవడు పాలకుర్తి మాజీ సర్పంచ్ అనారోగ్యంతో మరణించడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు సింగారపు రమేష్ లు అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం లో అనారోగ్యంతో మృతి చెందిన చిట్యాల రామచంద్రం భౌతికయాన్ని సందర్శించి వారి భౌతికాయం మీద ఎర్ర క్లాత్ కప్పి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరనారి ఐలమ్మ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని తన యవ్వన ప్రాయము నుండి సిపిఎం ఎర్రజెండా ఆధ్వర్యంలో అనేక ప్రజా ఉద్యమాలను నడిపారన్నారు. 20 సంవత్సరాలు సిపిఎం నుండి సర్పంచిగా గెలుపొంది పాలకుర్తి గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. పేదలు కార్మికులు రైతులకు అండగా పనిచేశారని, పాలకుర్తిలో వీరనారి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు సిపిఎం అగ్రనేత మాజీ ఎంపీ బృందాకరత్ తో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం గారితో ఐలమ్మ విగ్రహావిష్కరణ జరిపారని వారు తెలిపారు. భవిష్యత్తులో పాలకుర్తి అభివృద్ధి చెందుతుందని దూరదృష్టితో ఆలోచించి 100 ఫీట్ల రోడ్డు వెడల్పు ఆ రోజుల్లోనే ఆలోచించాడని ఆ ఘనత సిపిఎంకే దక్కుతుందన్నారు. ఆనాడే తాగునీటి సమస్యపై దృష్టి పెట్టి వాటర్ ట్యాంకుల నిర్మాణం చేసి పాలకుర్తి ప్రజల దాహం తీర్చాడని అన్నారు సర్పంచ్ గా ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటులో కీలక భూమిక పోషించాడని అన్నారు నిత్యం ప్రజా ఉద్యమాలలో ఉండే రామచంద్రం మరణం తీరనిలోటని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి ఇర్రి అహల్య రాపర్తి సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ సుంచు విజేందర్ మునిగెల రమేష్ కోడెపాక యాకయ్య చిట్యాల సోమన్న పార్టీ మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఎదునూరి మదర్ మాసం పెల్లి నాగయ్య బెల్లి సంపత్ ముసుకు ఇంద్రారెడ్డి భాస్కర్ సోమా అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.





**మాజీ సర్పంచ్ రామచంద్రం పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ మనవడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం రోజున మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కోల్పోవద్దని భరోసా కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక విప్లవ యోధున్ని కోల్పోయామని, ఐలమ్మ స్ఫూర్తితో బలహీన వర్గాల హక్కుల కోసం రామచంద్రం ఎనలేని పోరాటాలు చేశారని, 1981నుండి 2001 వరకు 21సం.రాల పాటు పాలకుర్తి గ్రామ పంచాయతీ సర్పంచిగా పనిచేసి, నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడ్డారని, పాలకుర్తి అభివృద్ధిలో ఆయన కృషి ఎంతో ఉందని కొనియాడారు. రామచంద్రం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, అతడు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన విగ్రహాన్ని కూడా పాలకుర్తిలో ఏర్పాటు చేయాలని కోరారు. ఐలమ్మ వారసుడు రామచంద్రం అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరిపించాలని, ప్రభుత్వ లాంఛనాలతో జరిపేలా చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, జనగామ కలెక్టర్ తో మాట్లాడతానాని చెప్పారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్,పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కడుదుల కర్ణాకర్ రెడ్డి,నాయకులు బండి కిరణ్, కమ్మగాని నాగన్న,



బానోత్ మహేందర్ నాయక్, కొల నారాయణ, శేరు వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

**చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల రామచంద్రం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు– జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ మనుమడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు అన్నారు. ముఖ్యమంత్రి గారు కూడా విషయం తెలిసి వారి అకాల మరణం పట్ల ప్రఘాడ సానుభూతిని తెలియజేశారని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు అన్నారు. మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రామచంద్రం కుటుంబ సభ్యులు, వారి కుటుంబసభ్యులు చిట్యాల శ్వేత సంపత్ లను పరామర్శించారు. మనో ధైర్యాన్ని కల్పించారు. రామచంద్రం పాలకుర్తి గ్రామ సర్పంచ్ గా ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతర శ్రామికుడని, ఐలమ్మ పోరాట పటిమతో పేద ప్రజలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తుది శ్వాస వరకు పేదల పక్షాన అండగా నిలిచిన రామచంద్రం మృతి బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, డీసీసీ జనరల్ సెక్రటరీ వంగాళ మల్లారెడ్డి, ఘట్కేసర్ మండల అధ్యక్షులు మహేశ్ గౌడ్,జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,జిల్లా నాయకులు శివరాత్రి కుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతి , ప్రకాశ్ ,వెంకట్,ప్రభాకర్,రఘు,అరవింద్ తదితరులు పాల్గొన్నారు. కామ్రేడ్ చిట్యాల రామచంద్రం పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్. పాలకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ చిట్యాల ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి మరణించాడు. విషయం తెలుసుకున్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, రామచంద్రం పార్థివ దేహానికి, పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కొడుకు సంపత్ కోడలు శ్వేత తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ను పరామర్శించారు. వారి వెంట, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు పులి గణేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, నాయకులు పోగు శ్రీనివాస్, భూమ రంగయ్య, సలేంద్ర శ్రీనివాస్, తదితరులున్నారు.

## సీఎం సభను విజయవంతం చేద్దాం

## మండలంలో సమన్వయ కమిటీ పర్యటన



ధర్మసాగర్ మార్చి 7 (మెజర్ న్యూస్) మార్చి 16న రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేయడానికి వస్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా మండల పార్టీ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ కోరారు. నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని రాయగూడెం , కాషగూడెం, కేశవనగర్, కేతంపల్లి జానకిపురం ,సాయి పేట గ్రామాల్లో సమన్వయ కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా యువతి,యువకులు, మహిళా సంఘాలతో వారు సమావేశాన్ని ఏర్పాటు చేసి బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం ప్రసాద్, సమన్వయ కమిటీ సభ్యులు పెసరు రమేష్, బొడ్డు ప్రదీప్ కుమార్,మునిగల యాకుబ్, మంద ఆరోగ్యం, వాంకుడోత్ మొగిలి, పాషా, మొట్ట యామిని తదితరులు పాల్గొన్నారు

## నిషేధిత విత్తనాలు వాడరాదు

## - బీటీ త్రీ విత్తనాలు విక్రయిస్తే జైలుకే..

## - నిబంధనలకు వ్యతిరేకంగా విక్రయించిన వారి వివరాలు తెలియచేయాలి

## - ఏడిఏ విజయ్ చంద్ర





మరిపెడ,మార్చి 07,మేజర్ న్యూస్(సూర్య):నిషేధిత విత్తనాలు,అనుమతి లేకుండా గ్రామాల్లో విత్తనాలకు సంబంధించి క్రయవిక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ జిల్లా ఏడిఏ వి విజయచంద్రా హెచ్చరించారు. శుక్రవారం ఆయన మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో నకిలీ విత్తనాలు, రైతుల ఆరోగ్యకర ఆరోగ్య నికి హానికరమైన విత్తనాల గురించి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా బీటీ త్రీ రకం విత్తనాలు వేయటం వలన అనారోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నాయని,దీనివల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. బిటి త్రీ విత్తనాలు పంట జీవాలు తింటే మృత్యువాత పడతాయని, పర్యావరణానికి కూడా నిహాని కారకమని అన్నారు. ఈ విత్తనాలు ఎవరైనా విక్రయిస్తే తమకు తెలియజేయాలన్నారు. అనంతరం మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ మాట్లాడుతూ నిషేధిత విత్తనాలు విక్రయించిన వారికి ఆరు సంవత్సరాలు జైలు శిక్షపడే అవకాశం ఉంటుందన్నారు. అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిని సహించేది లేదని, వారిపై ప్రత్యేక నిగా ఉంచామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి వీరసింగ్,వ్యవసాయ విస్తరణాధికారి వి. సైదమ్మ,గుండేపూడి రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ వసతుల కల్పనను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



పాలకుర్తి మార్చ్ 07 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలును శుక్రవారం అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వసతులు కల్పనను పర్యవేక్షించారు.నీటి వృధా అరి కట్టాలన్నారు. పాఠశాల ఆవరణ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని నిర్వహణ అధికారులను ఆదేశించారు.వంటగదిని సందర్శించి పరిశీలించారు. పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.పాఠశాల మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేసి సత్వరమే నివేదిక అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఆయన వెంట ఆర్డిఓ వెంకన్న తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాములు కళాశాల ప్రిన్సిపాల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## స్వయంపరిపాలనదినోత్సవంలోబోధించిన చిన్నారులు

### ప్రధానోపాధ్యాయులు సంజీవరావు



నెల్లికుదురు మార్చి7 మేజర్ న్యూస్(సూర్య) పాఠశాలల్లో ఉపాధ్యాయులతో విద్యను అభ్యసించే చిన్నారులు వారే ఉపాధ్యాయులై విద్యనునేర్పించారని పాఠశాలప్రధానోపాధ్యాయులు సంజీవరావు అన్నారు.శుక్రవారంమండలం లోని నైనాల గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంజీవరావు ఆధ్వర్యంలో,వావిలాలలో ఎంపీ యుపిఎస్ పాఠశాలలోప్రధానోపాధ్యాయులు కరుణాకర్ ఆధ్వర్యంలోఆధ్వర్యంలోఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించా రు.అనంతరం ప్రధానోపాధ్యాయులు సంజీవరావు మాట్లాడుతూహెడ్మాస్టర్ గాఎండి హర్షిద్,ఎంఈఓ గా అలేఖ్య,డిఇఓగా ఈశ్వర్ ప్రసాద్ వ్యవహరించారనిపి ఈ టి లుగాఆరు, ఏడు తరగతి విద్యార్థులువ్య వహరించారని,జడ్జిలుగా గతంలో పాఠశాల లో విధులు నిర్వహించి వెళ్లినశరాజశేఖర్,కాంప్లెక్స్ సిఆర్పి వీరస్వామి వ్యవహరించారని అన్నారు.విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయుల వ్యవహరించి వారి అనుభవాలను వారిమాట ల్లోఒక్కొక్కరు చెబుతూ ఆనందపడ్డారని అన్నారు.గ్రామస్థులు ఖమ్మంపాటియాకయ్య హజరై విద్యార్దులకుపరీక్ష ప్యాడులు బహుకరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సోమయ్య,రాం బాబు,రాజు, యాకుబ్,రాకేష్తదితరులు పాల్గొన్నారు .

# రెండు రాజకీయ పార్టీలను ఆడుకుంటున్న అసైండ్ భూమి



నర్సంపేట, మార్చి 7,మేజర్ న్యూస్ (సూర్య).నర్సంపేట సోషల్ మీడియా లో టాప్ రేటింగ్ లో ఉంది సర్వే నెంబరు 111.రోజు రోజు కీ అభివృధి చెందుతున్న నర్సంపేట మున్సిపాలిటీ లో నివాస గృహాల కోసం చుట్టూ ఉన్న గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో స్థలాలు కోనుగోలు చేస్తున్నారు.ఇదే అసర చేసుకుంటున్న రాజకీయనాయకులు రియాల్టర్ గా అవతారం ఎత్తుతున్నారు. పట్టా భూమి తో వ్యాపారం లో లాభాలు తక్కువ,మనము అధికారపార్టీకి చెందినా మీము ఏది చేసినా అడిగే వారు లేరు అని ఆలోచనతో తక్కువ ధరకు అసైన్డ్ భూములను కొనుగోలు చేసి వ్యాపారం చేస్తు తక్కువ టైం లో ధనవంతులు అవుతున్నారు.ఇదే కోవలో గత బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుడు రామస్వామి నాయక్ కూడా నర్సంపేట రెవెన్యూ పరిధిలోని మాదన్నపేట రోడ్డులో గల సర్వేనెంబర్ 111/1/91 %ట% 111/1/92 లలో భూమిని యజమానురాలు రామ అనసూయ దేవి తో 17-01-2019 రోజున విక్రయ ఒప్పందం చేసుకొని కోటి 60 లక్షలు చెలిస్తాడు. రిజిస్ట్రేషన్ సమయంలో అది కాస్త ప్రోహి బీటెడ్ లిస్టులో ఉందని రిజిస్ట్రేషన్ కుదరదు అధికారులు చెప్పడం తో అసలు కథ మొదలు అవుతుంది.రిజిస్ట్రేషన్ కాకపోవడం తో ఒప్పందం ఆగిపోతుంది.భూమి యజమానురాలైన రామ అనసూయ దేవి మృతి చెందుతుంది. ప్రభుత్వము మారుతుంది. ఆమె వారసులైన రామచంద్ర మోహన్ మరియు అతని కుటుంబ సభ్యులు ఫ్రేమ్ లోకి వస్తారు రిజిస్ట్రేషన్ కు వారు సహకరిస్తే లేరని అధికార పార్టీ నాయకులు ఇట్టి భూమి విషయంలో అన్యాయంగా చొరబడి నాకు నష్టం చేయాలని ఉద్దేశంతో భూమిపై దౌర్జన్యంగా వచ్చి పై భూమిలో మేకులు పోసి ముగ్గు పోసి హద్దురాలు ఏర్పాటు చేసి బ్రోచర్ రిలీజ్ చేసి ఏజెంట్ల తో ఇతరులకు అమ్ముతున్నారు అంటూ కోర్టు, అధికారాలకు మరియు జిల్లా కలెక్టరు కి వినతి పత్రాలు ఇస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు ఇది బి ఆర్ ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ ల నాయకుల గురించి టాప్ రేటింగ్ తో సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ అసైన్డ్ భూమి ఐతే అమ్మడం కొనడం రెండు కూడా నేరము అని చట్టం చేపుతుంది.ఆ భూమికి నిజమైన హక్కు దారులని గుర్తించి ఆ భూమి సక్రమమా కాదా నిర్ధారిస్తే ఆ భూమి కొనుగోలు చేసే ప్రజలు నష్టపోకుండా ఉంటుంది. రెండు పార్టీల నాయకుల మధ్య గొడవ సద్దుమనుగుతుంది.

# విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలి.

### డి ఇ ఓ రవీందర్ రెడ్డి

కురవి మార్చి 7 మేజర్ న్యూస్ (సూర్య ): విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని డి ఇ ఓ రవీందర్ రెడ్డిఅన్నారు. శుక్రవారం కురవి మండలం రాజోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. వార్షిక పరీక్షల నందు వచ్చే ఆన్సర్ బుక్లెట్ గురించి విద్యార్థులకు వివరించి, ఓఎంఆర్ షీట్ చూపిస్తూ వాటిని ఏ విధంగా వినియోగించాలో తెలియజేశారు. వార్షిక పరీక్షల నందు మంచి ఫలితాలు సాధించాలని, జిల్లాలో జరిగిన స్పెషల్ టెస్టుల మూలంగా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరిగిందని ఆయన అన్నారు. ఎస్ ఎస్ సి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.పాఠశాల లో లోకాస్ట్ నోకాస్ట్ యూరినల్ యూనిట్ నీ సందర్శించి, దాని నిర్మాణంలో కృషి చేసిన పిడి కాశీనాథ్ ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పాఠశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ మరియు పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి,



దామోదర్ , మోహన్,సురేష్, రాజేశ్వరి ,రవికుమార్, కాశీనాథ్, వసంత, భవాని, సతీష్ కుమార్, కిరణ్ కుమార్, నరేష్, ప్రభాకర్, శ్రీదేవి, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హక్కుల సాధనకై ఉద్యమించాలి



### - ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న

మరిపెడ,మార్చి 07,మేజర్ న్యూస్(సూర్య):మహిళలు హక్కుల సాధనకై ఉద్యమించాలని,మహిళల కోసం ఎన్ని చట్టాలు ఉన్న దానిని అమలు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపల్ పట్టణ కేంద్రంలో స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న హాజరై వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆనాడు మహిళలు అనుభవిస్తున్న సమస్యలకు వ్యతిరేకంగా ఓటు హక్కు కలిగించాలని పనిగంటలు తగ్గించాలని సిహెచ్ స్వేచ్ఛ స్వతంత్రం కావాలని కనీస వేతనం అమలు కావాలని తదితర సమస్యలపై మహిళలంతా ఏకమై కొట్లాడిన రోజే నేడు మనం జరుపుకున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని వారన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదర్శంగా తీసుకొని కార్మిక సమస్యల పట్ల సమస్యల పరిష్కారంకై మనందరం పోరాటంలో ముందుండాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరికుంట్ల జ్యోతి,కలమ్మ, రమ,రజిని,సువర్ణ,జిల్లా సీనియర్ నాయకురాలు ఎం రాములమ్మ,పుష్ప,గుమ్మడి లలిత,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వడ్లకొండ ఉపేంద్ర,ఆసియా సునీత శైలజ అయినాల విజయ,బిల్డింగ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య,జామ్మూర్తి అలవాల మల్లేశం సుంకర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తో బీజేపీ కుమ్మక్కై కాంగ్రెస్ ను ఓడించారు మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్



భీమదేవరపల్లి, మార్చి 07(మేజర్ న్యూస్ సూర్య):బిఆర్ఎస్ తో బీజేపీ కుమ్మక్కై ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించారని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై బిజెపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం అని హెచ్చరించారు. కారు పార్టీ తో కమలం పార్టీ చీకటి ఒప్పందాలు చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఓడించారని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కరీంనగర్ జిల్లాకు, హుస్నాబాద్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకువచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు పొన్నం ప్రభాకర్ పై బిజెపి నాయకులు మాట్లాడిన వ్యాఖ్యలకు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచామని, బిజెపి నాయకులు అహంకారంతో మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్, నాయకులు గనవేని కొమురయ్య, బొల్లంపల్లి రమేష్, చిట్కూరి రామచంద్రం, ఎదులాపురం తిరుపతి, సయ్యద్ భాష, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ హత్య కేసులో నిందితుల అరెస్ట్



శాయంపేట, మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య : పాత కక్షలతో మండలంలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన చింతనిప్పుల భద్రయ్య (మాజీ సర్పంచ్) పై బధవారం గొడ్డలితో హత్యాయత్నం చేసిన నిందితులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సిఐ రంజిత్ రావు తెలిపారు. సిఐ కథనం ప్రకారం మండలంలో గోవిందాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతనిప్పుల భద్రయ్య పై పాత కక్ష్యలతో అదే గ్రామానికి చెందిన ముప్పు శ్రీశైలం హత్యకు ప్రోత్సహించగా మద్యం మత్తులో అదే గ్రామానికి చెందిన బొత్త శ్రావణ్ కుమార్, బొత్త కుమారస్వామిలు గొడ్డలి తో హత్యాయత్నం చేశారు. నిందుడు బొత్త శ్రావణ్ కు మార్ ను ఏ1 గా హత్యను పోత్సహించిన ముప్పు శ్రీశైలంను అరెస్ట్ చేయగా ఏ2 నిందుడు బొత్తా కుమారస్వామి పరారిలో ఉన్నట్లు సీఐ తెలిపారు. ఈ హత్యయత్నం కేసులో శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్, కానిస్టేబుల్స్ సతీష్, శ్రీధర్, ఖలీద్. హోంగార్డు చందులు చాకచక్యంగా 48గంటల్లోనే నిందుతులను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు సిఐ రంజిత్ కుమార్ తెలిపారు .

# ఆశావర్కర్‌పై లైంగిక దాడిని పౌర సమాజం ఖండించాలి



**- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**- జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య డిమాండ్**

మరిపెడ,మార్చి 07,మేజర్ న్యూస్(సూర్య):దళిత ఆశా వర్కర్ పై అత్యాచారం జరిగి వారం రోజులు గడిచినప్పటికీ పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని,పౌర సమాజం ఈ చర్యలను ఖండించాలని,తక్షణమే అత్యాచారం చేసిన ఆ నిందితున్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆశా కార్యకర్తలతో కలిసి జగిత్యాల ఘటనపై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రాయికల్‌లో దళిత ఆశావర్కర్ గత నెల 27న శివరాత్రి రోజు డ్యూటీ పూర్తిచేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా,ఒక కామాందుడు దౌర్జన్యం చేసి,బెదిరించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఘటన జరిగి వారం రోజులవుతున్నప్పటికి పోలీసులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరంమాన్నారు. తక్షణమే నిందితునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈఘటనపై పోలీసుల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు.ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడంతో ఇలాంటి ఘటనలు మళ్లీ జరుగుతున్నాయని విమర్శించారు.ఇలాంటి ఘటనలను పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి,చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు.మహిళల రక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దళిత ఆశా వర్కర్ కు మెరుగైన వైద్యం చేయించాలని ఆ నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఆమె కుటుంబానికి నష్ట పరిహారం అందజేయాలని కోరారు. పోలీస్ యంత్రాంగం నిందితునికి అండగా ఉండి, బాధితురాలికి అన్యాయం చేసే వైఖరి అవలంభిస్తున్నట్టు కనపడుతుందన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలని.బాధితురాలుకి, ఇంటి స్థలం ఇచ్చి,ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అంతేగాక ప్రభుత్వ ఉద్యోగం, ఇతర ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కేవీపీఎస్ డిమాండ్ చేసిందన్నారు.ఈ అత్యాచార సంఘటనపై నిర్లక్ష్యం వహించిన స్థానిక పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పి పార్వతమ్మ, జి.భార్గవి,బి.కైక,డి.పుష్ప, ఎస్ కె.నసీమా,మాధవి, రహేళ ఉన్నారు.

# ఎం జె పి పాఠశాలలో ఘనంగా 25వ వార్షికోత్సవ వేడుకలు








శాయంపేట, మార్చి 7, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో 25వ వార్షికోత్సవ సంబరాలను పాఠశాల శుక్రవారం ప్రిన్సిపాల్ టి రేవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ సి ఓ ఎం రాజ్ కుమార్ పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలలో విద్యార్థుల నృత్య ప్రదర్శన, మై షో ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆర్ సి ఓ రాజ్ కుమార్ మాట్లాడుతూ తాను వరంగల్ జిల్లా సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించానని, గతంలో ఎం జె పి పాఠశాలలో నాలుగు సంవత్సరాలు పనిచేశానని తెలిపారు.శాయంపేట మండలంలోని ఎం జె పి పాఠశాల పిఎంశ్రీ కింద ఎన్నికవ్వడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని, పీఎం శ్రీ క్రింద ఎన్నికవ్వడంతో విద్యార్థులకు సైన్స్ పరంగా కానీ, అభివృద్ధి ప్రధంగా కానీ పాఠశాలకు ఫండ్స్ రావడంతో విద్యార్థులను విహారయాత్రలు చేస్తూ, చారిత్రక ప్రదేశాలను చూపించి వారిలో విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా పీఎం శ్రీ పథకం తోడ్పడుతుందని అన్నారు. పీఎం శ్రీ లాంటి పథకం శాయంపేట ఎం జె పి పాఠశాలకు రావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరము కూడా పాఠశాల వార్షికోత్సవ జరుపుకుంటున్నామని కానీ 25 వసంతాలు పూర్తిచేసుకున్న ఈ పాఠశాలకు విద్యార్థులు మంచి పేరు తీసుకువచ్చారని, గతంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక కమిటీగా ఏర్పడి పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. గతంలో చదువుకున్న విద్యార్థులు శాయంపేట గురుకుల పాఠశాలలో చదవడం తో ధన్యులమయామని పూర్వ విద్యార్థులు చెప్పడం ,ఈ గురుకులంలో ఉపాధ్యాయులుగా మేము పని చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ గురుకులంలో చదువుతున్నటువంటి పిల్లలను మా సొంత పిల్లలుగా చూస్తున్నామని, పాఠశాల ప్రిన్సిపల్ కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పదవ తరగతిలో 100% రిసల్ట్ ఉంటుందని, ఈ సంవత్సరం కూడా 100% రిజల్ట్ ఉండాలని ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఎల్లవేళలా విద్యార్థులకు అందుబాటులో ఉంటూ వారికి మంచి పౌష్టికాహారం అందిస్తూ విద్యార్థులను పర్యవేక్షిస్తూ పరీక్షల వేల స్టడీ అవర్స్ లో పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల చేత పర్యవేక్షణ చేస్తూ మంచి రిజల్ట్స్ కోసం సూచనలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు హాజరై విద్యార్థులకు చదువుపరంగా ఎలాంటి అవసరం వచ్చిన ముందుంటామని హామీని ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. అంత గొప్ప మనసున్న విద్యార్థులను తయారు చేయడం గొప్ప వరంగా భావిస్తున్నామని గురుకుల లో చదువుతున్న పిల్లలను మేము బాగా చూసుకుంటే మా పిల్లలను కూడా భగవంతుడు బాగా చూస్తాడని కాన్సెప్ట్ తో పనిచేస్తున్నామని, ఎల్లవేళల పిల్లలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామని మా యొక్క సెక్రటరీ అయినా సైదులు ఆదేశాలను శిరసావహిస్తూ పని చేస్తు ఈ పాఠశాలను పురోభివృద్ధిలోకి తీసుకుపోవడానికి కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు విద్యతోపాటు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నేర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ కే సత్యనారాయణ, ఎం జె పి కాలేజీ ప్రిన్సిపాల్ విజయ జ్యోతి, నల్లబెల్లి ప్రిన్సిపాల్ ఓ మల్లయ్య, అల్యూమిని అడ్వైజరీ కమిటీ మెంబర్ ఓం ప్రకాష్, కమిటీ మెంబర్లు నరేందర్,నాగరాజు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.